RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 291 గురువారం 22 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి
- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- మొత్తం 27 మంది హతం!
- ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు మృతి
- నంబాల కేశవరావుపై రూ.1.5కోట్ల రివార్డు
- ఇంత పెద్ద నేత చనిపోవడం- ఇదే మొదటిసారి! - అమిత్ షా
- నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఇది మైలురాయి - ప్రధాని మోదీ



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపూర్-బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవుల్లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, నంబాళ్ల కేశవరావు సహా 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రధాన కార్యదర్శి స్థాయి నేత ఎన్‌కౌంటర్‌లో మరణించడం 30 ఏళ్లలో తొలిసారని కేంద్రం హోంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

**పోలీసు సహాయకుడు మృతి**

మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో 28 మంది మవోయిస్టులు మరణించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ వర్మ తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ప్రాణాపాయం లేదని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నట్టు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**నంబాల కేశవరావుపై రూ.1.5కోట్ల రివార్డు**

ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాఢ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు - మిగతా 2 లో

# ఏపీలో పారిశ్రామిక పార్కు

- ముత్తుకూరులో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం
- 615 ఎకరాలు కేటాయింపు ఆ ప్రాంతానికి మహర్దశ!
- హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయాన్ని ఏపీకి తరలించాలని నిర్ణయం



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముత్తుకూరులో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ, - మిగతా 2 లో

## 'హైదరాబాద్‌లోని రింగ్ రోడ్డు తరహాలో

# విశాఖలో సెమీ రింగ్ రోడ్



భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు 2026 ఏప్రిల్ నాటికి పూర్తవుతాయని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. విశాఖలో మంత్రి మాట్లాడుతూ భోగాపురానికి అనుసంధానిస్తూ ప్రతిపాదించిన 22 రోడ్లలో 15 ఇప్పటికే పూర్తవుతున్నాయన్నారు. 115 రోజుల్లో మిగిలిన వాటికి సంబంధించిన ప్రణాళికను - మిగతా 2 లో

- భోగాపురానికి అనుసంధానిస్తూ ప్రతిపాదించిన 22 రోడ్లలో 15 పూర్తి
- భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు 2026 ఏప్రిల్ నాటికి పూర్తి
- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

## జూన్ 3 నుంచి అయోధ్యలో రామ్ దర్బార్ ప్రాణప్రతిష్ట



- రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జూన్ 3 నుంచి 5 వరకు
- జూన్ 6 నుంచి భక్తుల కోసం మొదటి అంతస్తు
- రాజకీయ నాయకులను, అధికారులను ఎవరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదు

# సీఎం రేవంత్ కాళ్లు మొక్కిన ఐఏఎస్



- ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం
- అధికారులందరికీ వార్నింగ్ !
- ఈ ఫోటోలు వీడియోలు సోషల్మీడియాలో వైరల్

ఐఏఎస్ అధికారి శరత్ వ్యవహారం వివాదాస్పదం అయింది. దీంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రభుత్వ అధికారులందరికీ కీలక సూచనలు చేస్తూ సర్క్యులర్ పంపించారు. ప్రభుత్వ సమావేశాల్లో కానీ.. ప్రజా సమావేశాల్లో కానీ అధికారులు అనుచితంగా ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా - మిగతా 2 లో

# 'భారత్ అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు'



జెనీవాలో జరుగుతున్న 78వ ప్రపంచ ఆరోగ్యసభ సదస్సును ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ స్పందించారు. పట్ల భారత్ చూపిన నిబద్ధత, మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన పోస్ట్ పెట్టారు. "నమస్తే, భారత్ ప్రధాని నరేంద్ర మోదీ చరిత్రాత్మక 78వ ప్రపంచ ఆరోగ్యసభ సదస్సులో మాతో చేరారు. పట్ల భారతదేశం చూపిన నిబద్ధత, మద్దతుకు మేం కృతజ్ఞులం" అంటూ టెడ్రోస్ పోస్ట్ చేశారు. - మిగతా 2 లో

- 78వ ప్రపంచ ఆరోగ్యసభ సదస్సులో మోదీ ప్రసంగం
- కృతజ్ఞతలు తెలిపిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్
- ఆయుష్మాన్ భారత్ పథకం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ
- ఆయుష్మాన్ భారత్ పథకం 580 మిలియన్ల మందికి వర్తిస్తుంది
- ఉచిత చికిత్సను అందిస్తుంది

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం



గాలివాన నేపథ్యంలో అప్రమత్తమైన పైలట్ వాతావరణ శాఖ సూచన మేరకు కోదాడలో అత్యవసర ల్యాండింగ్ కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్

# రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

- రాజీవ్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో రాజీవ్ గాంధీ చేసిన కృషిని కొనియాడారు
- మోదీకి అండగా రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు
- అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను ఇందిరా గాంధీ నియంత్రించారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ భారతరత్న,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు.రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు.

**గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు..**

రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ - మిగతా 2 లో

# పాక్‌కి బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు



లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసు న్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాము బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి.. మద్దతు తెలిపామని ఆయన గుర్తు చేశారు.ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ - మిగతా 2 లో

- పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకున్నారు
- పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనకడుగు వేశారన్నారు

## మొదటిపేజీ తరువాయి

## పాక్‌కి బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు..



రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తున్నారంటూ కిషన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తన చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారని గుర్తు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు.. రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబంతోపాటు కాంగ్రెస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతామని.. అది తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు తాము కట్టుబడి పని చేస్తామన్నారు.ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన అభివర్ణించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని రాజీవ్ గాంధీ నిలబెట్టారన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని వివరించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకున్నారన్నారు. తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారని ఆయన సోదాహరణగా వివరించారు.తమ దేశాన్ని తామే రక్షించుకోగలుగుతామని ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనకడుగు వేశారన్నారు. అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం..



తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో అప్రమత్తమైన పైలట్ వాతావరణ శాఖ సూచన మేరకు కోదాడలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెళ్తున్నారని తెలుస్తోంది.

## సీఎం రేవంత్ కాళ్లు మొక్కిన ఐఏఎస్

నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరారు. 1968 ఏఐఎస్ రూల్స్ కు అనుగుమంగా మసలుకోవాలన్నారు. అధికారుల ప్రవర్తన ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఉండాలి కానీ.. తగ్గేలా ..నవ్వుల పాలయ్యేలా ఉండకూడదన్నారు.గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ .. కలెక్టర్ల కార్యాలయాలను ప్రారంభించడానికి వెళ్లినప్పుడల్లా అక్కడి అధికారులు కేసీఆర్ కాళ్లకు మొక్కేవారు. ఐఏఎస్ అధికారులు పూర్తి స్థాయిలో గౌరవాన్ని కోల్పోతున్నారన్న విమర్శలు అప్పట్లో వచ్చేవి. అయితే ఇలా చేయవద్దని అప్పట్లో ప్రభుత్వం కానీ.. ఇంకెవరూ కానీ ఆదేశించలేదు. కానీ ఇప్పుడు మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఐఏఎస్ శరత్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి.. అధికారులంతా రూల్స్ పాటించేలా చూడాలని.. సీఎస్ కు సూచించినట్లుగా తెలుస్తోంది. అందుకే సీఎస్ ప్రత్యేకంగా అధికారులకు సందేశం పంపారని అంటున్నారు.

## జూన్ 3 నుంచి అయోధ్యలో రామ్ దర్బార్ ప్రాణప్రతిష్ట



అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి మందిరంలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జూన్ 3 నుంచి 5 వరకు జరుగనుంది. ఈ కార్యక్రమం అనంతరం జూన్ 6 నుంచి భక్తుల కోసం మొదటి అంతస్తు తెరవబడుతుందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాజకీయ నాయకులను, అధికారులను ఎవరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదని 101 మంది వేద పండితులకు మాత్రమే ప్రత్యేక ఆహ్వానాలు పంపినట్టు పేర్కొన్నారు. కాగా ఆలయంలోని మొదటి అంతస్తులో రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడితో సహా 18 వైట్ మార్బుల్ విగ్రహాలు మే 23న ప్రతిష్ఠించబడనుండగా.. ఇప్పటికే ఈ విగ్రహాలు జైపూర్ నుంచి అయోధ్య చేరుకున్నాయని.. భరతుడు, శత్రుఘ్నుడి విగ్రహాలు తర్వాత స్థాపిస్తామని వెల్లడించారు.జలవాస్, అన్నవాస్, ఔషధివాస్, శయ్యావాస్ ఆచారాల అనంతరం జూన్ 5న గంగా దసరాతో ఈ కార్యక్రమం ముగుస్తుందని పేర్కొన్నారు. మందిర సముదాయంలోని శివుడు, హనుమంతుడు, సూర్యుడు, గణేశుడు, దుర్గ, అన్నపూర్ణ ఆలయ శిఖరాలకు స్వర్ణ తాపడం పనులు నిన్నటి నుంచే ప్రారంభం అయ్యాయని తెలిపారు. కాగా మందిరం ప్రధాన భాగం ఆగస్టు-సెప్టెంబర్ 2025లో, పరకోట నవంబర్ 2025లో, మొత్తం సముదాయం డిసెంబర్ 2025 నాటికి పూర్తవుతుందని ఆలయ వర్గాలు వెల్లడించాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### మొదటిపేజీ తరువాయి

ఉందని పోలీసులు తెలిపారు. గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా నంబాల కేశవరావు పనిచేశారు.

**మాస్టర్ మైండ్ నాంబాల కేశవరావు**

వరంగల్ ఆర్ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరాలు సూత్రధారిగా ఉన్నారు.

**ఇంత పెద్ద నేత చనిపోవడం- ఇదే మొదటిసారి! : అమిత్ షా**

పోలీసుల ఎన్‌కౌంటర్‌లో సీపీఐ-మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు చనిపోయినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరక ఎక్స్?లో పోస్ట్ చేశారు. నక్సలిజంపై భారత్ చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి స్థాయి నాయుకుడిని భద్రతా దళాలు అంతం చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు.

"నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఇది మైలురాయి. ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లోని నిరాయణపుర్‌లో జరిగిన ఆపరేషన్‌లో మన భద్రత దళాలు 27మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి. వీరిలో సీపీఐ- మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగానిలిచిన



నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు." అని అమిత్‌షా పేర్కొన్నారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో పాల్గొన్న భద్రతా దళాల ధైర్య సాహసాలను ప్రశంసించారు. ఈ ఆపరేషన్ తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని, 84మంది లొంగిపోయారని తెలిపారు. 31 మార్చి 2026లోగా నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం నిశ్చయించుకుందని ఉద్ఘాటించారు.

**ప్రధాని మోదీ రిట్వీట్**

"ఈ అద్భుతమైన విజయం సాధించిన మన దళాలను చూసి గర్విస్తున్నాము. మావోయిజం ముప్పును నిర్మూలించడానికి, మన ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది." అని అమిత్ షా ట్వీట్?ను రిట్వీట్? చేశారు ప్రధాని మోదీ.

# 'భారత్ అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు'



### మొదటిపేజీ తరువాయి

అయితే ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, "ఆరోగ్యం కోసం ఒక ప్రపంచం" థీమ్ కింద ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాలకు భారతదేశం అందిస్తున్న సహకారాన్ని వివరించారు.ఆయుష్మాన్ భారత్ పథకం గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. 'ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా కార్యక్రమం. 580 మిలియన్ల మందికి వర్తిస్తుంది. ఉచిత చికిత్సను అందిస్తుంది. ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం కోసం ఆయన మూడు సూచనలు ఇచ్చార. ఆరోగ్యకరమైన భావి ప్రపంచం కలుపుకొనిపోవడం, సమగ్ర దృష్టి, సహకారంతోనే అది సాధ్యం' అని మోదీ చెప్పారు.ప్రపంచ ఆరోగ్యం అత్యంత దుర్బలులపై మనం చూపే శ్రద్ధపైన ఆధారపడి ఉంటుందని మోదీ తెలిపారు. భారతదేశ ఆరోగ్య సంస్కరణల్లో కలుపుకొనిపోవడం ప్రధానమైనదిగా పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ 58 కోట్లమందికి ఉచిత చికిత్సలు అందుతున్నట్లు తెలిపారు. 70 ఏళ్లు దాటిన భారతీయులు అందరికీ వర్తించేలా ఇటీవలే దీన్ని విస్తరించామన్నారు. భారత్‌లో వేలాది ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాల విస్తృత నెట్‌వర్క్ ఉందని వెల్లడించారు. క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు వంటి రుగ్మతలను ముందస్తు పరీక్షల ద్వారా గుర్తించడానికి ఇవి దోహదపడుతున్నట్లు చెప్పారు.వేలాది ప్రభుత్వ ఫార్మసీలు తక్కువ ధరకు నాణ్యమైన మందులు అందిస్తున్నట్లుగా మోదీ వివరించారు. ఆరోగ్య వసతులను మెరుగుపరచడంలో సాంకేతికత పాత్ర గురించి చెబుతూ గర్భిణులు, పిల్లలకు టీకాలు వేయడంలో ఉపయోగపడుతున్న ప్రత్యేక డిజిటల్ ఆరోగ్య గుర్తింపు వ్యవస్థను ప్రస్తావించారు. టెలీ మెడిసిన్ అనేది ఇపుడు వైద్యులకు అందరినీ చేరువ చేసిందని చెప్పారు. జూన్ నెలలో రాబోతున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను గుర్తుచేస్తూ ఈ ఏడాది ఒకే భూమి, ఒకే ఆరోగ్యసమాజం కోసం యోగా పేరుతో నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రపంచ దేశాలన్నీ పాల్గొనాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# 'హైదరాబాద్‌లోని రింగ్ రోడ్డు తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్

### మొదటిపేజీ తరువాయి

అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తామన్నారు. విశాఖలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. ఈ క్రమంలో వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు.ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ. 7 వేల కోట్లు కావాలని వివరించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పులు చేసి వాటిని పక్కదారి పట్టించారని ధ్వజమెత్తారు. 2014- 2019 మధ్య 7 లక్షల టిడ్కో ఇళ్లు ప్రతిపాదించగా గత ప్రభుత్వం వల్ల అవి ఆగిపోయాయని ఆరోపించారు. కేవలం 2 లక్షల ఇళ్లు కూడా పూర్తి చెయ్యలేక పోయారన్నారు. ఎంత ఖర్చుఅయినా లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించడానికి సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. ఈ ఏట విజయదశమికి అందిస్తామని హామీ ఇచ్చారు.

**గడువుకు ముందే పూర్తయ్యేలా భోగాపురం విమానాశ్రయ పనులు**

ప్రతీ ఇంటికి నీరిచ్చేలా 2021 లో అమృత్ పథకం కోసం కేంద్రం నిధులిస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడటం వల్ల మళ్లీ అమృత్ నిధులు వచ్చాయన్నారు. దీనికోసం రూ.834 కోట్లు నిర్దేశించారన్నారు. కొద్దినెలల్లో అమృత్ పథకం ద్వారా సర్ఫేస్ వాటర్ వస్తుందని స్పష్టం చేశారు.విశాఖ మెట్రోకు సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతామన్నారు. డబుల్ డెక్కర్ మెట్రో కింద డీపీఅర్ ఇచ్చారని చెప్పారు. 'కోటి మంది ప్రజానికం ఉన్న హైదరాబాద్?కు రింగ్ రోడ్డు



ఉంది అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్ నిర్మిస్తాం' అని వెల్లడించారు. మరోవైపు తాజాగా విశాఖ మెట్రో కోసం జనరల్ కన్సల్టెన్సీని నియమిస్తూ అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ బిడ్లను ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

# రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే తీవ్రవాదం మీద పోరాటం చేయడమే



### మొదటిపేజీ తరువాయి

ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్ అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు" అన్నారు.అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ.రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ%ొ% రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# ఏపీలో పారిశ్రామిక పార్కు

### మొదటిపేజీ తరువాయి

పలు విద్యుత్ ప్రాజెక్టులకు భూ కేటాయింపులు జరిపారు. హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయాన్ని ఏపీకి తరలించాలని నిర్ణయించారు. రైతుల సమస్యలపై మంత్రుల కమిటీని ఏర్పాటు చేస్తూ, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుదీర్ఘంగా సాగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో పలు అంశాలపై కేబినెట్ చర్చించింది. అనంతరం పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే ముత్తుకూరులో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఏపీఐఐసీకి 615 ఎకరాలు కేటాయించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అదానీ పవర్‌కు తాడిమర్రిలో 500 మెగావాట్లు, కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల కోసం భూ కేటాయింపులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎకరా రూ.5 లక్షలు చొప్పున భూమి కేటాయించేందుకు అనుమతి ఇచ్చింది.మరోవైపు హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలనే ప్రతిపాదనకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకానికి పచ్చజెండా ఊపింది. ఇక విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు గానూ స్టడీసెంటర్లు ఏర్పాటు చేసేందుకు అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీకి ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి అనుమతి ఇచ్చింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి 500 ఎకరాలు కేటాయించాలన్న మంత్రుల కమిటీ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపీ లెదర్ ఫుట్‌వేర్ పాలసీ 4.0కి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ వర్సిటీ ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్.. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదించిన 11 సంస్థల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ఈ 11 సంస్థలు రూ.30 వేల కోట్ల



పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా 35 వేల ఉద్యోగాల కల్పన జరగనుంది.

**రైతు సమస్యలపై మంత్రుల కమిటీ ఏర్పాటు**

మరోవైపు ఏపీ కేబినెట్ భేటీలో రైతుల సమస్యలపైనా సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పంట దిగుబడులు, అంతర్జాతీయ మార్కెట్లో ధరలపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా గిట్టుబాటు ధరలు, వ్యవసాయ దిగుబడులు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షించనుంది. మరోవైపు ఏపీ కేబినెట్ భేటీలో 45 నిమిషాల పాటు వ్యవసాయ రంగం, రైతుల కష్టాలు, మార్కెటింగ్ అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ఊరట కలిగించేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక



## ముధోల్ తహసిల్దార్ కు నాయకుల సన్మానం



ముధోల్:21మే( తెలంగాణ సేన న్యూస్)మండల కేంద్రమైన ముధోల్ నూతన తహసిల్దార్ గా శ్రీలత ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో నాయ కులతో తహసిల్దార్ శ్రీలతను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహాల్దార్ మాట్లాడుతూ మండలంలోని నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, పతంగి కిషన్, రావుల శ్రీనివాస్, పోశెట్టి, పల్లె నాగేష్,కాలే వార్ దిగంబర్, భీమ్ రావు తో పాటు తదితరులున్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు కు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లాలో ఈనెల 22 నుంచి 15 కేంద్రాల్లో**

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారిని చిలక రమణి**




భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 21.ఈ నెల 22 నుండి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు జిల్లాలోని 15 పరీక్ష కేంద్రాలలో ప్రారంభం కానున్న యని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి రమణి తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30. నుండి సాయంత్రం 5.30 ల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించి పరీక్షలను పక్కడబందీగా జరిపేందుకు సమావేశము ఏర్పాటు చేసి పలు ఆదేశాలు జారీ చేసామన్నారు. పరీక్ష కేంద్రాలలోని పోలీస్ స్టోరేజ్ పాయింట్స్ కు ప్రశ్న పత్రములు పోలీస్ ఎస్కార్ట్ ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరములో 3593 రెండవ సంవత్సరములో 1975 మంది విద్యార్థులు పరీక్షకు ఫీజు చెల్లించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళనకు గురికాకుండా 15 నిమిషాలముందే కేంద్రానికి చేరుకుని పరీక్షలు మంచిగా వ్రాయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని చిలుక రమణి తెలిపారు.

### క్రీడలు చదువుల పట్ల

### ఆసక్తి శారీరకంగా మానసికంగా మనోధైర్యం కలిగి ఉండాలి.

**జిల్లా యువజన క్రీడల అధికారికి ధనుంజయుడు**



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 21.బాలికలు మహిళలు పోటీ ప్రపంచం లో క్రీడలు చదువు పట్ల శారీరకంగా మానసికంగా మన ధైర్యం కలిగి ఉండాలన్నారు జిల్లా యువజన క్రీడల అధికారి కె ధనుంజయులు ఉద్బోధించారు.బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమములో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ అనాజీపురం క్రీడా మైదానంలో టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అదేవిధంగా బేటీ బచావో బేటీ పఢావో , ఇండియా కో ఏజ్ భధావో, ఆడపిల్లని రక్షించండి ఆడపిల్లల్ని గౌరవించండి . ఆడపిల్లలే మానవజాతికి మూలం అనే నినాదంతో ముందుకు సాగాలి అని తెలిపారు.అదేవిదంగా సిఎం కప్ స్టేట్ లెవెల్ లో ఖో ఖో లో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులను ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. విద్యార్థిని విద్యార్థులకు వాలీబాల్స్ ను పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కే. హర్ష జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ , జెండర్ స్పెషలిస్టులు కె.భార్గవి , పి. నికిత , అకౌంట్స్ అసిస్టెంట్ జి. సుమలత , వి.పుష్ప ఎమ్ టి ఎస్, పి డి , . ( కోచ్) ఆంజనేయులు , మాజీ సర్పంచ్ మల్లేశం , విద్యార్ధిని విద్యార్దులు మహిళలు 100 మందికి పైగా గ్రామ యువత పాల్గొన్నారు.

## కేసీఆర్ మీద కక్ష సాధింపు మానుకోవాలి

**- కొట్టాల యాదగిరి ముదిరాజ్**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం గజ్వేల్ లో టిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ముదిరాజ్ మహాసభ వైస్ చైర్మన్ నాచారం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ధాన్యం దిగుబడిలో రాష్ట్రం ఆదర్శంగా నిలువగా, కెసిఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా దేశానికి తెలంగాణ రైతు అన్నం పెట్టే స్థితికి చేరుకున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు నివారించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయగా, జీర్ణించుకోలేని సీఎం రేవంత్ రెడ్డి కేసిఆర్ కుటుంబంపై కక్షగట్టి కుట్రపూరిత చర్యలు చేపడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ 80 వేల కోట్లతో చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులో చిన్న చిన్న లోపాలు సహజమని, అయితే వాటిని సాకుగా చూపుతూ కోడిగుడ్డుపై కాంగ్రెస్ ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. అంతేకాకుండా ప్రాజెక్టుల నిర్మాణంతో అధిక దిగుబడి రాగా, ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసినట్లు తెలిపారు. ఓవైపు అకాల వర్షాలు పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవని, అన్నదాతలు రోడ్లపై ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ కనికరించకపోతుండడం సిగ్గుచేటని నిలదీశారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి అమలులో చేతులెత్తేయగా, గత ప్రభుత్వ పథకాలు సైతం అమలు చేయలేని దుస్థితికి చేరుకున్నట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా డైవర్ట్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నట్లు పేర్కొన్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పోడు భూములు రైతులకు పట్టాలు అందించి పొజిషన్ చూపించగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఆ రైతులను అటవీ అధికారులు వేధిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులు, చట్టాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులపై ఎన్ని అక్రమ కేసులు బనయించినా నిర్దోషిగా బయటపడడం ఖాయమని అన్నారు

### ఆర్టీసీ నిర్మల్ డిపోను సందర్శించిన ఇంచార్జ్ ఆర్.ఎం. డిప్యుటి ఆర్.ఎం.



నిర్మల్ :మే 21/తెలంగాణ సేన న్యూస్ ఆర్టీసీ నిర్మల్ డిపోను ఆదిలాబాద్ రీజియన్ ఇంచార్జ్ ఆర్.ఎం.ప్రణీత్,డిప్యూటీ ఆర్.ఎం.ఓ హర్ష ఆకస్మికంగా తనికి చేపట్టారు.డిపో కు నూతనంగా వచ్చిన ఇంచార్జ్ ఆర్.ఎం.ప్రణీత్ ను డిప్యూటీ ఆర్.ఎం ఓ హర్షను డిపోమేనేజర్ కే పండరి స్వాగతం పలికి సన్మానించారు.ఆదాయ వ్యయం ల గురించి ఆరా తీశారు.కండక్టర్,డ్రైవర్ల పనితీరును పరిశీలించారు.పలు ఫైళ్లను తనికి చేశారు.పెళ్లిళ్లకు శుభాకార్యలు ఎక్కువ ఉండడం వల్ల బస్సులు ప్రయాణికులకు అనుగుణంగా సమయ పాలనతో నడపాలని సూచించారు.పెళ్లిళ్లకు శుభాకార్యాలకు అద్దెప్రాతిపతిక బస్సులు ఇవ్వాలని సూచించారు.ఇప్పటి వరకు ఆదిలాబాద్ రీజియన్ లోనే మొదటి స్థానములో ఈ డిపో ఉంది.ఇకముందు రాష్ట్రములోనే మొదటి స్థానములో ఉండాలని తెలిపారు.కార్యక్రమములో డిపోమేనేజర్ కే పండరి, అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ టీ దినోత్సవం



అంతర్జాతీయ టీ దినోత్సవం సందర్భంగా బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త, జర్నలిస్ట్ బైరి ప్రభాకర్,భాను తో కలిసి టీ సేవించారు అనంతరం వారు మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ టీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు,ప్రజా జీవితంలో టీ ఒక దివ్య ఔషధం అని బాధ వచ్చిన సంతోషం వచ్చిన మిత్రులతో కలిసి టీ త్రాగటం జరుగుతుందని,నిత్యం ప్రజలకు టీ అందజేస్తున్న టీ షాప్ యజమానులకు,సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి.

**విద్యార్థులకు లౌడ్ రీడ్ ద్వారా పాఠాలు నేర్పించాలి.**



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 21.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.బుధవారం భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ హై స్కూల్లో జరుగుతున్న టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి టీచర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పేద విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు .టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. తర తరాల తల రాతలు మార్చేది చదువు ఒక్కటే అని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ ద్వారా టీచర్లు పాఠాలు చెప్పి ఒకటికి రెండుసార్లు వ్రాయించాలన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా టీచర్లు చర్య తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో టీచర్లు సంబంధిత ట్రైనర్లు పాల్గొన్నారు.

## రైతులు సమీకృత వ్యవసాయం వైపు మళ్ళాలి.

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**





ముధోల్:మే 21/తెలంగాణ సేన న్యూస్.రైతులు సమగ్ర సమీకృత వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో మహిళా రైతు అర్షియా బేగం నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ క్షేత్రంలో ఐకెపి, నరేగా నిధులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కొరమీను చేపల కుంటను, అలాగే చేపల ఆహారంగా ఉపయోగించే అజోల్ల పాండ్, పశువుల పాకలు, కూరగాయల తోటలను కలెక్టర్ పరిశీలించారు. చిన్న స్థలంలో చేపల పెంపకం ద్వారా ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో సంవత్సరానికి నాలుగు లక్షల వరకు ఆదాయం రావచ్చున్నారు. అజోల్ల, సేంద్రీయ విధానాలతో చేపల పెంపకం, కూరగాయల సాగు చేస్తున్న రైతును కలెక్టర్ అభినందించారు. ఆసక్తి ఉన్న ఇతర రైతులు కూడా ఈ క్షేత్రాన్ని సందర్శించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎక్కువ మంది రైతులు ఈ విధానాలను అనుసరించాలన్నారు. స్వయం సహాయ సంఘాలు కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పోర్టేబుల్ భూసార పరీక్ష యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ యంత్రాల ద్వారా భూసార పరీక్షలు త్వరగా, తక్కువ ఖర్చుతో పూర్తవుతాయని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో ఆర్డీవో కోమల్‌రెడ్డి, డీఆర్‌డీవో విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివకుమార్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి.

**విద్యార్థులకు లౌడ్ రీడ్ ద్వారా పాఠాలు నేర్పించాలి.**




భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 21.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.బుధవారం భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ హై స్కూల్లో జరుగుతున్న టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి టీచర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పేద విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు .టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. తర తరాల తల రాతలు మార్చేది చదువు ఒక్కటే అని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ ద్వారా టీచర్లు పాఠాలు చెప్పి ఒకటికి రెండుసార్లు వ్రాయించాలన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా టీచర్లు చర్య తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో టీచర్లు సంబంధిత ట్రైనర్లు పాల్గొన్నారు.

### గ్రామ పరిపాలన అధికారుల వ్రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 21.ఈ నెల 25 న జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు, పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం భువనగిరి పట్టణంలోని పరీక్ష జరగబోయే వెన్నెల కాలేజీలో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా , పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు.కలెక్టర్ వెంట భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. జగన్మోహన్ ప్రసాద్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడు ఏ ఏం సీ చైర్మన్ మల్లారెడ్డి




భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడు అని, అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టడానికి వారు చేసిన కృషి మరువలేనిదని కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో భారతదేశం రాణించడానికి వారు ఎంతో కృషి చేశారని, వారు చేసిన కృషి గొప్పదని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, శాంతం స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకం శ్రీనివాస్, నాయిని శ్రీను, జయల వేణుగోపాల్, అరికల స్వామి, అరికల కనకయ్య, గౌరప్ప, స్వామి, అజ్మీర్, అమర్ సింగ్, భానోత్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు

### మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు, మరో పాతిక మందికి పైగా మావోయిస్టుల హత్య ను ఖండించిన చందులాల్



మహబూబాబాద్, తెలంగాణ సేన: అడవుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన "ఆపరేషన్ కగార్" నేడు హత్యాకాండకి బహిరంగ లైసెన్స్ ఇవ్వడం దారుణ చర్యగా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు అంగోత్ చందూలాల్ మాట్లాడుతూ.... ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో కేంద్ర సాయుధ బలగాల కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25 మందికి పైగా మృతి చెందినట్లు తెల్సింది. ఒకవైపు శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్న సమయంలో ఇలాంటి దారుణనికి ఒడిగట్టడం ఫాసిస్టు నీతిని వెల్లడి చేస్తున్నది. ఆపరేషన్ కగార్ ఆపాలని మేధో వర్గాలు, ప్రజాతంత్ర వాదులు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర సర్కార్ ని కోరుతున్నా మోడీ, అమిత్ షాల ప్రభుత్వం స్పందించకపోగా తమ నరమేధాన్ని తీవ్రతరం చేసిందని తెలిపారు. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అంతిమంగా అడవి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఫహల్గామ్ "ఉగ్రదాడి" క్రూర నేరస్తుల నుండి పర్యాటకులకు భద్రత కల్పించడానికి, ఆ దాడి తర్వాత నేరసుల్ని బంధించి శిక్షించడానికి లేని శ్రద్ధ శాంతి చర్చల్ని కోరుతున్న మావోయిస్టు పార్టీ మీద కేంద్రీకరణ చేస్తున్న క్రూర విధానాన్ని ఖండించాలని ప్రజలకు ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ మరియు రాష్ట్ర కమిటీ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. దేశ ప్రజలు కోరుకుంటున్న నేరస్తుల్ని వదిలేసి, ఈ ఆపరేషన్ కగార్ కి ప్రాధాన్యత ఇవ్వడాన్ని నిరసించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కగార్ ఆపరేషన్ ని వెంటనే ఆపాలనీ, సైనిక బలగాలను వెనక్కి రప్పించాలనీ, ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలనీ డిమాండ్ చేస్తున్నాం. ఈ బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు మరియు మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుంది. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.

### ముధోల్ నియోజకవర్గంలో రైతులతో కలిసి బిఆర్ఎస్ ధర్నా



నిర్మల్ / ముధోల్ నియోజకవర్గం / మే 21 ( తెలంగాణసేన న్యూస్ ) జిల్లా ప్రతినిధి.నిర్మల్ జిల్లా ముధోల్ నియోజక వర్గంలో రైతులతో కలిసి బి ఆర్ ఎస్ బుధవారం రోజు ధర్నా నిర్వహించింది. నిర్మల్ , భైంసా రహదారిపై రైతులతో కలిసి తడిసిన వరి ధాన్యాన్ని రోడ్డు పైన ఉంచి బి ఆర్ ఎస్ మహాధర్నాను నిర్వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అకాల వర్షానికి రైతన్నలు కుదేలు అయ్యారని బిఆర్ఎస్ నాయకులు కోమ్రే కిరణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లను కొనడంలో ఆలస్యం చేయటం ఈ పరిస్థితికి కారణమని అన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతన్నల ను ఆదుకోవాలని కిరణ్ కొమురెవర్ అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఈ ధర్నాలో డిమాండ్ చేశారు. చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల తెలంగాణలో రైతన్నలు రోడ్డుపైకి వచ్చారని, తెలంగాణలో తడిసిన ప్రతి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మల్ , భైంసా రహదారిపై కిలోమీటర్ల పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. బి ఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన పోరాటం చేసిందని కిరణ్ కొమురెవర్ అన్నారు.

## నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో బదిలీలు



నిర్మల్ / మే 21 ( తెలంగాణసేన న్యూస్ ) జిల్లా ప్రతినిధి.66 మంది సివిల్ కానిస్టేబుల్స్, 29 మంది హెడ్ కానిస్టేబుల్స్.6 మంది ఎ.ఎస్.ఐలకు బదిలీలు.అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ క్రింద కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా బదిలి ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.తేది : 21-05-2025 నాడు భైంసా మరియు నిర్మల్ సబ్ డివిజినల్ పరిధిలోని " సివిల్ కానిస్టేబుల్స్. హెడ్ కానిస్టేబుల్స్ మరియు ఎ.ఎస్.ఐలకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ క్రింద బదిలీల ప్రక్రియ నిర్వహించడం జరిగింది. గత ఆరు సంవత్సరాల తరువాత ఇప్పటి వరకు బదిలీలు కాని వారు, 4 సం॥ల సర్వీసు ఒకేచోట పూర్తి చేసిన వారు, 3 సం॥ల సర్వీసు పూర్తి చేసిన ఎ.ఎస్.ఐలుబదిలీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినందుకు బదిలీ అయిన పోలీస్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

### ఘనంగా స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ ఘనంగా 34వ వర్ధంతి!



నిర్మల్ : మే 21 :తెలంగాణ సేన న్యూస్.తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ శిశు సంక్షేమ శాఖ ( నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి) సీతక్క కార్యాలయంలో ( ప్రజా భవన్ లో ) మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి, మరియు బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్,మరియు కార్యకర్తలు ఉన్నారు .

## 111 ప్రభుత్వ భూమిని సర్వే చేసి గుడిసె వాసులకు న్యాయం చేయాలి

**గుడిసె వాసులపై తప్పుడు సమాచారంతో కేసులు పెట్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్**



నర్సంపేట మే 20 (తెలంగాణ పత్రిక) నర్సంపేటలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ 111 ప్రభుత్వ భూమిలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి నిరుపేదలైన వారు గుడిసెలు వేసుకుంటే 2020లో గుగ్రపు రమాదేవి బైరు భవాని ఆ భూమి మాది అంటూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న దళితుల మీద తప్పుడు సర్వే నెంబర్లతో వారిపై కేసులు పెట్టించి సుమారు 500 మంది గుడిసెలను పోలీస్ సహకారంతో జెసిబి పెట్టి తొలగించి గుడిసె వాసులను ఇబ్బందులు పెట్టరు.111 ప్రభుత్వ భూమి ఇప్పటికైనా సర్వే చేసి గుడిసె వాసులకు న్యాయం చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారి ఉమారాణి ని కోరిన డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి బాబు .ఈ కార్యక్రమంలో డిబిఆర్పి డివిజన్ మహిళా కమిటీ అల్లం రాజక్క గండికోట సమ్మక్క డిబిఆర్పి నర్సంపేట మండల ఇన్చార్జి కొలెపాక మొగిలి బాదావత్తు సక్రు పిట్టలేలేంద్ర ముని గాల దేవయ్య మాలోతు విజయ్ దామెర యెల్ల బాయ్ డి సి బాబా దామెర ప్రసాద్ తెప్ప విజయ మొద్దు కోమల పల్లె పోచమ్మ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షంతో వరి ధాన్యం వర్షార్పణం



ఖానాపూర్ /మే 21/తెలంగాణ సేన న్యూస్.ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాలతో పాటు పట్టణంలో బుధవారం రోజున కురిసిన అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం రాసులు నీటిపాలు అయినవి.రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యన్నీ అధికారులు తేమ పేరుతో కొనుగోలు చేయడం ఆలస్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం సరిగా ఆరిన వాటిన అయినా కొనడం లేదని ఆరబెట్టిన, ఎప్పుడూ చెడగొట్టు వాన పడుతుందో అని భయపడుతున్నారు. సరైన వసతులలేమితో సాకాలంలో ధాన్యం కొనక పోవడంతో కళ్ళల్లోనే ధాన్యం తడుస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.అలా చెయ్యకుంటే రైతులు మరింత నష్టపోయే పరిస్థితి ఉందనీ అధికారులు వరి ధాన్యాన్ని వెనువెంటనే తరలించాలని రైతుల కోరారు. తడిసిన ధాన్యాన్నీ కూడా కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# మావోయిస్టు కార్యదర్శి నంబలా కేశవ రావు మృతి



భద్రాచలం, హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్: సిపిఐ మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబల్ల కేశవ రావు ఏ బసవ రాజు కు విప్లవ జోహార్లు. 2018 నుండి ఎన్ కౌంటర్ లో మరణించే వరకు ఏడేళ్ళ పాటు కా. బిఆర్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించాడు. అప్పటి వరకు బిఆర్ 2001 లో గత పీపుల్స్ వార్ పార్టీలో సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సిఎంసి) ఏర్పాటు చేసినప్పటి నుండి దానికి బాధ్యుడిగా ఉన్నాడు. 2004 లో సిపిఐ మావోయిస్టు ఏర్పడినప్పుడు కూడా సిఎంసి బాధ్యుడిగానూ, పొలిట్ బ్యూరో సభ్యుడిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తూ విప్లవోద్యమానికి నాయకత్వం వహించాడు. 1973-74 లో ఆర్ఈసి లో పిప్లవ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టినప్పటి నుండి వెనక్కు తిరిగి చూడలేదు. ఆయన వరంగల్ లో ఏబివిపి గూండా, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా మిలిటెంట్ గా పోరాడటంలో చాలా ముఖ్యమైన పాత్ర వహించాడు. ఆర్ఈసి అంటే రాడికల్ ఇంజనీరింగ్ కాలేజ్ అని పేరు తెచ్చుకోవడంలో ఆయనది కూడా గణనీయమైన పాత్ర.ఎమర్జెన్సీలో విప్లవకారులందరి మీద నిర్బంధం ప్రారంభం కావడంతో ఆయన అజ్ఞాత జీవితాన్ని ఎంచుకున్నాడు. అప్పటి నుండి ఆయన ఇక వెనుతిరిగింది లేదు. వరంగల్ లోనే అజ్ఞాత జీవితం గడిపిన కాలంలో వరంగల్ హమాలీలను ఆర్గనైజ్ చేయడానికి ఆయన కొన్ని నెలల పాటి హమాలీగా పనిచేశాడు. 1980 లో అడవిలోకి దళాలను పంపాలని పార్టీ నిర్ణయం తీసుకున్నప్పుడు తూర్పు గోదావరి జిల్లాకు పంపిన మొదటి దళానికి కమాండర్ గా గంగన్న పేరుతో ఆయన వెళ్ళాడు. ఆ తరువాత అంచలంచెలుగా దండకారణ్య ఉద్యమ నిర్మాణంలో ఆయన భాగమయ్యాడు. మొదట ఫారెస్ట్ లయజన్ కమిటీలో ఆ తరువాత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోకి ఎన్నుకోబడ్డాడు. ఆ తరువాత కొన్ని ఏళ్ల పాటు గంగన్న పేరుతోనే దండకారణ్య కమిటీ కార్యదర్శిగా పనిచేశాడు. 1986 లో ఒక సారి ఆయన ఒక అపాయింట్మెంట్ కు వెళితే ఆ విషయం తెలిసి ఆయనను పట్టుకోవడానికి ఎస్‌టిఎఫ్ పోలీసులు అక్కడ మాటు గాచి ఆయనను పట్టుకోగానే వారిని కొట్టి, వారిపై ఫైర్ చేసి అక్కడి నుండి తప్పుకున్నాడు. అప్పటి నుండి ఎన్ కౌంటర్ లో అమరుడయ్యే దాకా ఇక మరి పోలీసుల చేతికి చిక్క లేదు.భారత విప్లవోద్యమం సాధించిన అనేక సైనికపరమైన విజయాలకు సిఎంసి నాయకుడిగా ఆయన ప్రత్యక్ష సారధి. 1995 లో ఉన్నత సైనిక ఫార్మేషన్ లు ఏర్పాటు చేయడంలో, 2000 లో పీపుల్స్ గెరిల్లా ఆర్మీ, 2004లో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని ఏర్పాటు చేయడంలో ఆయనది కూడా కీలక పాత్ర. ఈ గెరిల్లా ఆర్మీ కి కమాండర్ గా ఆయన ఏపి, తెలంగాణ, బిహార్, ఝూర?ండ్, దండకారణ్యమంతటా బలగాలకు శిక్షణ ఇవ్వడంలోనూ, సైనిక చర్యలలోనూ ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నాడు.భారత దేశంలో ఎన్నో సార్లు అనేక ఎంఎల్ పార్టీలు విలీనం అయినా, అనేక రాజకీయ సమస్యలతో పాటు, నాయకత్వ సమస్యలతో కూడా కొట్టుమిట్టాడి మళ్ళీ చీలికలకు గురి అయ్యాయి. కానీ పీపుల్స్ వార్, పార్టీ యూనిటీలు విలీనం అయిన తరువాత అయినా, పీపుల్స్ వార్, ఎంసిసిఐ లు విలీనం అయినప్పుడైనా కింది స్థాయిలో కొన్ని ఒడిదుడుకులు, అనైక్యతలు ఉన్నా, కేంద్ర స్థాయిలో బలమైన ఐక్యత సాధించడంలో మిగిలిన నాయకత్వ కామ్రేడ్స్ తో పాటు కా. బిఆర్ ది కూడా చాలా గొప్ప పాత్ర ఉంది. దండకారణ్యంలో గెరిల్లా బేస్ లు ఏర్పాటు చేయాలని, ప్రజా రాజ్యాధికార సంస్థలను ఏర్పాటు చేయాలనే కీలక రాజకీయ నిర్ణయాలలో కా. బిఆర్ ఎంతో గొప్ప పాత్ర నిర్వహించాడు.విప్లవోద్యమం చాలా గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో 65 ఏళ్ల వయసులో కా. బిఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆ గడ్డు పరిస్తితి నుండి బయట పడటంలో పార్టీని ముందుకు నడిపించడానికి తన కొన ఊపిరి దాకా ఆ కామ్రేడ్ ప్రయత్నిస్తూ ఆ ప్రయత్నంలో భాగంగానే ఆ విప్లవ గడ్డ మీద పోరాడుతూనే 72 ఏళ్ల బసవ రాజ్ అమరుడు ఎన్కౌంటర్లో మృతి చెందాడు. ఎన్కౌంటర్ ఖండించిన పౌర హక్కుల సంఘం : శాంతి చర్చలు జరపకుండా కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఎన్కౌంటర్ చేయడానికి పౌర హక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ తో పాటు దేశ ప్రజలు శాంతి చర్చలు జరపాలని కోరుకుంటుంటే కేంద్రం చర్చలు జరపకుండా ఎన్కౌంటర్లు చేయడం సరికాదని అన్నారు. ఆపరేషన్ కగార్ వల్ల ఆదివాసుల హననం జరుగుతుందని, కేంద్రం ఇప్పటికైనా సాధించలు జరపాలని డిమాండ్ చేశారు.

### నర మేధాన్ని ప్రజలు ప్రజాస్వామ్యక వాదులు ఖండించాలి

### సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాలా కేశవరావు తో సహా 25 మందికి పైగా మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండించాలి అని తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ కార్యదర్శి పి సూర్యం తెలిపారు. బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలు గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల లో కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుంది అన్నారు. ఇవాళ ఉదయం నుండి ఛత్తీస్ ఘర్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు తో పాటు 25 కి పైగా మృతి చెందారు అని పేర్కొన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్నప్పటికీ. ఆపరేషన్ కగార్ ని ఆపివేయాలనీ, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్న , నరేంద్రమోడీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం పట్టిచ్చుకోవడం లేదు. పైగా నరమేధాన్ని తీవ్రతరం చేసింది ,అన్నారు. రోజూ దేశ పౌరులను హత్యలు చేస్తూ పోతుంది అని,అడవి నుంచి ఆదివాసీలను ఖాళీ చేయించి, అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది అన్నారు. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి, బలగాలను వెనక్కి రప్పించాలి. ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలి. బూటకపు ఎన్కౌంటర్ లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరుతున్నాం అన్నారు.

# అధికారుల అలసత్వం నిర్లక్ష్యంగా ఇంటర్ పరీక్ష కేంద్రం

### ఒకవైపు నంబర్ లు వేస్తున్న సిబ్బంది మరోవైపు వీఆర్ఓ ల సదస్సు

### ప్రతిష్టాత్మకంగా మే 22 నుంచి అడ్వాన్స్ సప్లిమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాధ్యతారహితంగా బుధవారం సమావేశం ఏర్పాటు చేయటం పై ఆశ్చర్యం

### సాధారణ సమయాలలో సహితం ఎటువంటి సదస్సులు సమావేశాలకు అనుమతించరు



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 21.ఇంటర్ పరీక్షా కేంద్రంలో వి ఆర్ ఓ ల సదస్సు నిర్వహించడం ప్రభుత్వ అధికారుల అలసత్వం బహిర్గత మవుతుంది. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వి ఆర్ ఓ ల సదస్సు వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న విషయం అందరికీ విధితమే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షల సమయాలలో పరిసర ప్రాంతాలలో ఎటువంటి కార్యకలాపాలకు అనుమతించరు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాలు, జిరాక్స్ సెంటర్ లు మూసి వేయటం, 144 సెక్షన్ విధించడం కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ పరీక్షలు నిర్వహిస్తున్నారు. భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుకు విరుద్ధంగా బుధవారం వి ఆర్ఓల సదస్సు నిర్వహించడం గమనార్హం. మే 22 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణ కు హాల్ టికెట్ నెంబర్ లు వేస్తున్న సిబ్బంది ఒకవైపు, వి ఆర్ ఓ సదస్సు మరోవైపు .సుమారు 100 మంది కి పైగా హాజరు కావడం భోజనాలు ఏర్పాటు చేయడం వేదిక మీద సన్మానాలు ఇతరత్రా కార్యక్రమాలతో సమావేశం నడుస్తున్న కార్యక్రమం . మీడియా దృష్టికి రావటంతో విషయమై కళాశాల ప్రిన్సిపల్ పాపి రెడ్డితో మాట్లాడడానికి ప్రయత్నించిన సందర్భంలో ఫోన్ ఎత్తక పోవడంతో ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారిని రమణి తో మాట్లాడిన మీడియా ప్రతినిధి కి తనకు ఎటువంటి సమాచారం లేదని, ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతానని చెప్పారు. అనంతరం ప్రిన్సిపల్ మీడియాతో మాట్లాడుతూ వీఆర్వో లకు శిక్షణ తరగతులకు మాత్రమే నిర్వహించుకుంటాము అంటే ఇవ్వడం జరిగిందని వివరించారు.మొత్తం మీద అధికారుల అలసత్వం , బాధ్యతారహితంగా పరీక్ష కేంద్రం నిర్వహణ అనే అభిప్రాయం పలువురి లో వ్యక్తం అవుతుంది. సంబంధిత శాఖ అధికార యంత్రాంగం స్పందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అంటున్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### అనుమతులు లేని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించని పాఠశాలల ముందు ప్రత్యక్షంగా ధర్నాలు చేపడతాం

### కలెక్టరేట్ ఏవో జగన్మోహన్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించిన

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్, మే 21.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో జగన్మోహన్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధనలు అర్బన్ రూరల్ ల లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్, కార్పొరేట్ ,పాఠశాలలు ఫీజులు వసూలు చేయాలన్నారు.అదనంగా ఫీజులను తీసుకోవాలంటే కలెక్టర్ ,డీఈఓ, తల్లిదండ్రుల కమిటీ నిర్ణయం అధికారం మేరకు మాత్రమే ఫీజులు పెంచుకోవడానికి జీవో నెంబర్ 42 సూచిస్తుందని వివరించారు. ప్రభుత్వ అనుమతులు లేని కనీస మౌలిక సదుపాయాలు కల్పించని ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేయాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కు చర్యలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. జీవో నెంబర్ 42 లో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో అర్హత ను ప్రతి సంవత్సరం తుంగలో తొక్కి 10 నుంచి 20 శాతం వరకు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకోవడం వల్ల పేద, బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందని ,దీనిపై ఈ విద్యా సంవత్సరం దృష్టి సారించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి అన్నారు. దాంతో పాటు జిల్లా కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలు గ్రౌండ్ లో విశాలమైన తరగతి గదులు, వెంటిలేటర్ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వాష్ రూమ్ లు, అర్హత గల టీచర్ లు ను పలు అంశాలలో విద్యా సంవత్సరం మానిటరింగ్ చేయాలని దీంతోపాటు నెంబర్ 2,10,92,42. ప్రభుత్వ జీవోలను పకడ్బందీగా అమలు చేసి డీజీ ఒలంపియాడ్ ఈ టెక్నో ప్రభుత్వ అనుమతి లేని తోక పేర్లను తొలగించాలని ప్రభుత్వాన్ని కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ యాదాద్రి జిల్లా సమితి ఆధ్వర్యంలో అనుమతులు లేని మౌలిక సదుపాయాలు కల్పించని పాఠశాలల ముందు ప్రత్యక్షంగా ధర్నాకు దిగుతాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ జిల్లా సమితి సభ్యులు రాంపాక చందు పాల్గొన్నారు

# పిడుగు పడి గొర్ల కాపరి మృతి



ఏషబోయిన చేరాలు యాదవ్ 46కొత్తగూడ తెలంగాణ సేన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయికి చెందిన ఏషాబోయిన చేరాలు యాదవ్ రోజువారి పనిలో భాగంగా గొర్ల ను కాపుతుండగా భారీ వర్షం పడటంతో పిడుగుపడి తుది శ్వాస పెట్టారు విడిచారు వీరికిభార్య పేరు ఐలమ్మ కుమారుడు మహేందర్ కోడలు రవళి కూతురు క్యాతం మమత లు ఉన్నారు తేదీ 21 బుధవారం మే 2025 మధ్యాహ్నం మూడు గంటల కు సరసనపల్లి ప్రాంతంలో.. భారీ వర్షం పిడుగు పడి తుది శ్వాస విడిచారు వీరి మరణంతో ఓటాయిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సరస్వతి పుష్కరాలకు ఆర్ టి సి స్పెషల్ బస్సులు

### యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి హెచ్ మురళీకృష్ణ



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 21. ప్రసిద్ధ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి ఎచ్ మురళీ కృష్ణ వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని యాదగిరిగుట్ట, భువనగిరి , ఆలేరు పట్టణాల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి 12 సంవత్సరాలకొకసారి జరిగే సరస్వతి పుష్కరాలకు శనివారం అనగా మే 24-2025 న యాదగిరిగుట్ట డిపో నుండి ఎక్స్ ప్రెస్ బస్సులు ఉదయం 5.00 గంటలకుయాదగిరిగుట్ట నుండి బయలుదేరి 5:30 గంటలకు భువనగిరి, 6:30 కు ఆలేరు నుండి బయలుదేరుతాయని ఆయన అన్నారు. ఈ పుష్కరాల ప్రత్యేక బస్సులకు మహాలక్ష్మి పథకం వర్తించదని ఆయన తెలిపారు. పెద్దలకు రూ.900 పిల్లలకు రూ 500 చొప్పున చార్జీ చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్ళే ప్రతి బస్సుకు 40 మంది, ప్రయాణికులు/ భక్తులు తప్పనిసరిగా ఉన్నచో పుష్కరాలు పూర్తి అయ్యేవరకు ప్రతి రోజూ బస్ సౌకర్యం ఉంటుందని ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు వెళ్ళే భక్తులు/ ప్రయాణికులు

1) సరస్వతి పుష్కర స్నానం
2) కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం
3) ఘనపూర్ (ఘనేశ్వరాలయం)
4) రామప్ప
5) వేయి స్తంభాల గుడి
6) భద్రకాళి ఆలయం ప్రదేశాలు చూసే అవకాశం కలదని ఆయన అన్నారు. సరస్వతి పుష్కరాల ప్రత్యేక బస్ బుకింగ్ కొరకు పోన్ నెంబర్లు

891995084
,7382836203
,7382835016 సంప్రదించాలని ఆయన కోరారు.

## రైతులు సమీకృత వ్యవసాయం వైపు మళ్ళాలి.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ముధోల్:మే 21/తెలంగాణ సేన న్యూస్.రైతులు సమగ్ర సమీకృత వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో మహిళా రైతు అర్షియా బేగం నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ క్షేత్రంలో ఐకెపి, నరేగా నిధులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కొరమీను చేపల కుంటను, అలాగే చేపల ఆహారంగా ఉపయోగించే అజోల్ల పాండ్, పశువుల పాకలు, కూరగాయల తోటలను కలెక్టర్ పరిశీలించారు. చిన్న స్థలంలో చేపల పెంపకం ద్వారా ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో సంవత్సరానికి నాలుగు లక్షల వరకు ఆదాయం రావచ్చన్నారు. అజోల్ల, సేంద్రీయ విధానాలతో చేపల పెంపకం, కూరగాయల సాగు చేస్తున్న రైతును కలెక్టర్ అభినందించారు. ఆసక్తి ఉన్న ఇతర రైతులు కూడా ఈ క్షేత్రాన్ని సందర్శించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎక్కువ మంది రైతులు ఈ విధానాలను అనుసరించాలన్నారు. స్వయం సహాయ సంఘాలు కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పోర్టేబుల్ భూసార పరీక్ష యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ యంత్రాల ద్వారా భూసార పరీక్షలు త్వరగా, తక్కువ ఖర్చుతో పూర్తవుతాయని తెలిపారు.ఈ క్షేత్ర సందర్శనలో ఆర్డీవో కోమల్‌రెడ్డి, డీఆర్‌డీవో విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివకుమార్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో భారీ వర్షం





సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిపిస్తున్న సందర్భంగా రోడ్లు జలమయం అయి చెరువులను తలపిస్తున్నాయి, వాహన దారులకు ఇబ్బందిగా మారింది, క్యాసారం గ్రామానికి చెందిన రవి గౌడ్ పండించిన వరి ధాన్యం వర్షానికి తడిసి పోయింది, కుండపోతగా కురుస్తున్న వర్షం,అకాల వర్షాలలో చేతికి వచ్చిన పంట వర్షార్పణం కావడంతో కొంత మంది రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

## గునిగంటి కుటుంబాన్ని పరామర్శించిన

### ఇల్లందు నియోజకవర్గ కోరం కనకయ్య



మహుబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు తెలంగాణ సేన మే 21చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో గునిగంటి బుచ్చాలు మరణం అనంతరం వారి కుమారులైన డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ గారు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న జిల్లా నాయకులు జగన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ గారు మరియు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు పరామర్శించారు, ఆయన తో పాటు తమ్ముడు కోరం సురేందర్ గారు, కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబాబు గారు, గార్ల చైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ గారు, బయ్యారం %భూజూ% చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి గారు , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ గారు, బయ్యారం మండల నాయకులు నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ %ఐఔజీ×జీఖ% అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ గారు మరియు మహబూబాబాద్ జిల్లా సాక్షి విలేకరులు మహబూబబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంగిరేకుల నరేష్ చిన్న గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొని బుచ్చాలు గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు

# మధ్య భారతంలో మారణహోమాన్ని ఆపాలి

### శాంతి చర్చల కమిటి ఛైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్

హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్: పీడిత ప్రజల విముక్తి కోసం గత అర్ధ శతాబ్దం నుండి పోరాటం చేస్తున్న మావోయిస్టులతో చర్చలు జరపడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సార్యం వీడి వెంటనే కాల్పులు విరమణ చేయాలని శాంతి చర్చల కమిటి ఛైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెూటల్ లో శాంతి చర్చల కమిటి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జైసింగ్ రాథోడ్ అధ్యక్షతన బుధవారం జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మధ్య భారతదేశంలో జరుగుతున్న పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరుగుతున్న అంతర్ యుద్ధంలో సామాన్య ప్రజలు, అమాయక ఆదివాసీలు చనిపోతున్నారని, ఆరు నెలల పాప, గర్భవతి, ఆహారం కోసం అడవికి వెళ్ళిన ఆదివాసీలు అసువులు బాస్తున్నారని, రాజ్యం తరుపున పోలీసులు సైతం మరణించి మధ్య భారతమంతా నెత్తురోడుతున్నదని అన్నారు. చనిపోతున్న వారిలో ఎవరు మావోయిస్టులో, ఎవరు ఆదివాసీలో తెలియని స్థితి నెలకొన్నదని ఈ మారణహోమాన్ని గమనించిన శాంతి చర్చల కమిటి అభ్యర్థన మేరకు మావోయిస్టు పార్టీ కాల్పులు విరమణ చేసి శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని, కేంద్ర ప్రభుత్వం మాత్రం స్పందించకుండా దాడులను మరింత పెంచి సామాన్య ప్రజలను సైతం నిష్కారణంగా చంపేస్తున్నారని, కాల్పుల విరమణ స్థితిలో ఉన్నవాళ్ళను చుట్టుముట్టి చంపేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. భారతదేశంలో రక్తమెందుకు పారాలి? పోలీసులు, సామాన్య ప్రజలు, మావోయిస్టులు ఎందుకు చనిపోవాలని ప్రశ్నించాడు. హక్కుల కోసం పోరాటం జరిగిన నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, అస్సాం, మణిపూర్ ఉద్యమకారులతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకున్న భారత పాలకులు మావోయిస్టులతో చర్చలు జరిపితే సమస్య ఏంటని ప్రశ్నించారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లాంటి వాళ్ళను సంప్రదించాలని చూసినా వారు పట్టించుకోవడం లేదని అన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడం కోసం ప్రధాని మోడీ, హెూం మంత్రి వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఉగ్రవాదులను దేశంపైకి ఉసిగొల్పి అమాయకులను చంపుతున్న శత్రు దేశంతో చర్చలు జరుపుతున్న పాలకులు మన దేశ పోరాటయోధులతో ఎందుకు చర్చలు జరపడం లేదో ప్రజలంతా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్ ఘడ్ లో ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపుతామని మానిఫెస్టోలో పొందుపరచి అందుకు బిన్నంగా ప్రవర్తిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యల వల్ల మధ్య భారత దేశంలో ఆదివాసీల జీవనం మొత్తం చిన్నాభిన్నమై జీవించే హక్కు కోల్పోతున్నారని అన్నారు. ఇక నుండి ఏ ఒక్కరు చనిపోయినా మోడీ, అమిత్ షా లే బాధ్యత వహించాలని, మధ్య భారత క్రూరత్వానికి బిజెపి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దేశ భక్తి అంటే దేశంలోని ప్రజలు అభివృద్ధి చెంది సమానత్వం రావాలని, దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెట్టడం కాదని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పాలకులు రాజ్యాంగ హక్కులను హరించి వేయడాన్ని ఎవరు ఒప్పుకోరని అన్నారు. మావోయిస్టులను చంపిన పోలీసులకు డబ్బులిస్తామని ప్రకటించడం ఏ నీతి అని, ఆర్ ఎస్ ఎస్ నీతి ఇదేనా? ఇది బుద్ధుడు పుట్టిన నేలనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాంతి చర్చల కమిటి రాష్ట్ర సభ్యుడు సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఓబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, చుంచు రాజేందర్, అనిక్ సిద్ధికి, చిల్ల రాజేంద్రప్రసాద్, బొట్ల బిక్షపతి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ లు మాట్లాడుతూ మావోయిస్టులతో చర్చలు జరిపి భారతదేశంలోని ప్రజలను కాపాడాలని, చర్చలు జరపాల్సిన పాలకులు బేషిజానికి పోరాదని, చర్చలను పాలనలో బాగంగా చూడాలని అన్నారు. ఆపరేషన్ కగార్ ప్రకటించిన తర్వాత మధ్య భారతదేశంలోని ఆదివాసీ ప్రజలను ఇళ్ల నుండి బయటకు రాకుండా నిర్బంధించి కనీస సౌకర్యాలు లేక



హింసిస్తున్నారని, ప్రజలను రక్షించాల్సిన పాలకులు మారణహెూమానికి పాల్పడుతుంటే పౌర సమాజం మౌనంగా ఉండరాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు ద్వారా ఎన్నుకోబడిన పాలకులు అదే ప్రజలను చంపడం దుర్మార్గమని, శాంతి చర్చలను సామాన్యుల సమస్యగా చూడాలని అన్నారు. మావోయిస్టు రాజకీయాలకు శాంతి చర్చల కమిటీకి సంబంధం లేదని, సామాన్య ప్రజలను రక్షించడం, మానవ హననాన్ని ఆపడమే శాంతి చర్చల కమిటి లక్ష్యమని అన్నారు. మధ్య భారతంలో జరుగుతున్న పోరాటాన్ని మానవీయ కోణంలో చూడాలని అన్నారు. దాయాది దేశంతో చర్చలు జరపడానికి అఖిలపక్ష కమిటీలను వేసిన కేంద్ర ప్రభుత్వం పట్టింపులకు పోకుండా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి అఖిల పక్ష కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. పౌర సమాజం వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్ని ప్రతిపక్ష పార్టీలను సంప్రదించి శాంతి చర్చల కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ నబీ, పండుగ శ్రీనివాస్, ఆదినారాయణ, దొమ్మటి ప్రవీణ్ కుమార్, కోండ్ర నర్సింగరావు, మిద్దెపాక ఎల్లన్న, బానోతు మంగీలాల్, ఉదయ్ సింగ్, డాక్టర్ జగదీష్, ముంజాల బిక్షపతి గౌడ్, రాదండి దేవేందర్, నున్న అప్పారావు, సూరం నిరంజన్, ఐతం నగేష్, నలిగింటి చంద్రమౌళి, సింగారపు అరుణ, పోతరాజు లక్ష్మీనారాయణ, బొుషెట్టి వెంకన్న, కందుకూరి దేవదాసు, యాకయ్య, వలపదాసు కుమార్, ఆర్ వి చలం, లాజరస్, కల్లెపెల్లి సుభద్ర, వెంకట నాయక్, మద్రి మహేష్, ధబ్బకట్ల సుమన్, పళ్ళకొండ హరికుమార్, చాగంటి కిషన్, ఎర్ర విజయ్, మంగీలాల్ నాయక్, మాన్ సింగ్, బిరుదురాజు శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం


'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్న ఏడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభ్రదతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూతాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం. దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి. ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దకాలం కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది. ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్ఐ, మిట్టల్, వేదాంత రీసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరింత. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది. కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం. భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు త్రీవ కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# మరో పోరాటానికి నాంది




ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ సమాజం నాటి పాలకుల అలసత్వంతో అణచివేతకు గురైంది. కరువు- కాటకాలతో భూములు బీళ్లు వారడం, అతివృష్టి-అనావృష్టి, ఆకలి, అప్పులు, దారిద్ర్యం వెంటాడింది. మరోవైపు పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. వందల మీటర్ల లోతు వరకు బోర్లు వేసినా, బావులు తవ్వినా నీటి చుక్క దొరకని దుస్థితి. తెలంగాణ ఎడారిని మరిపించింది. ఆంధ్రా వలసవాద పాలనలో మన బతుకులేమిటో, మన గమనం ఏమిటో తెలియని అయోమయ పరిస్థితి. ఈ నేపథ్యంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను చూసి ఆవేదన చెంది ఒక వేగుచుక్కలాగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వచ్చారు. తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను వివిధ కోణాల్లో అధ్యయనం చేసి ఉద్యమ వ్యూహాలను రూపొందించుకోవడంలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. చివరకు తన పదవులకు రాజీనామా చేసి 2001 ఏప్రిల్ 27న జలదృశ్యం వేదికగా టీఆర్‌ఎస్‌ను స్థాపించి, ప్రజలను ఉద్యమ పథంలో నడిపారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ ఎంత నిబద్ధతతో పని చేశారో.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో అంతే నిబద్ధతతో కృషి చేశారు. ఒకనాడు ఆంధ్రా పాలకులు వ్యవసాయం దండగ అన్న చోటే వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. మిషన్ భగీరథ, 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్తు, ఐటీ, పారిశ్రామికరంగాల్లో వృద్ధి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పన, కులవృత్తులకు చేయూత, ఆసరా పింఛన్లు అందజేశారు. దశాబ్దం పాటు కొనసాగిన కేసీఆర్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయి. వినూత్న పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకొచ్చారు. కానీ, గత దశాబ్ద కాలంగా జరిగిన అభివృద్ధి 16 నెలల కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందడం బాధాకరం. శాంతియుతంగా సుదీర్ఘ కాలం పోరాటం చేసి, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన స్వరాష్ట్రాన్ని సాధించి, దశాబ్దం పాటు అధికారంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ దగాపడిన తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఈ రజతోత్సవ సభ మరో పోరాటానికి నాంది పలుకనున్నది.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి



సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు. డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్‌ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# అధ్యక్షుడి ఎంపిక అంతర్మథనం




బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో గతంలో ఆరెస్సెస్‌దే పెత్తనం సాగేది. అయితే, ఇదంతా 2014కు ముందు ముచ్చట. 2014, 2019 ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతు అవసరం లేకుండా బీజేపీని మోదీ సోలోగా ఎప్పుడైతే అధికారంలోకి తీసుకువచ్చారో అప్పట్నుంచి పరిస్థితి మారిపోయింది. కానీ, 2024లో సీన్ మళ్లీ రివర్స్ అయ్యింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పార్టీ అధ్యక్షుడి ఎంపికలో మోదీ ప్రభావం నామమాత్రంగా మారడంతో.. తమ ఉనికిని చాటుకోవడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మరోవైపు తమకు నచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించాలని మోదీ-షా వర్గం పట్టుబడుతున్నది. వెరసి సంఘ్‌పరివార్ నేతలు, బీజేపీ నాయకుల మధ్య నెలకొన్న ఈ వివాదం కారణంగా బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో తీవ్రమైన జాప్యం నెలకొన్నట్టు అర్థమవుతున్నది. బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మెమోరియల్‌ను ఆయన సందర్శించారు. అదే సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో మోదీ భేటీ అయ్యారు. దీంతో అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆరెస్సెస్-బీజేపీ మధ్య నెలకొన్న పొరపొచ్చాలకు ముగింపు పలకడంతో పాటు కొత్త అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగుతుందని అందరూ భావించారు. అయితే, అలా జరగలేదు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎంపికకు మరింత సమయం పట్టేలా కనిపిస్తున్నది. 2020లో బీజేపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జగత్ ప్రకాశ్ నడ్డా ఇప్పటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీలో సాధారణంగా 'వన్ మ్యాన్, వన్ పోస్ట్' అనే నిబంధన ఉంటుంది. అయితే, ఈ సూత్రానికి అతీతంగా నడ్డా అధ్యక్ష పదవితో పాటు ఆరోగ్య మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పలు పదవులను చేపట్టడం గమనార్హం. నిర్ణీత సమయంలో అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను చేపట్టడం ఆ పార్టీలో ఓ ఆనవాయితీగా, నియమంగా ఉండేది. అయితే, ఈసారి అది గాడి తప్పినట్టు తెలుస్తున్నది. గత చరిత్రను చూసుకుంటే, ఆరెస్సెస్ ఎంపిక చేసిన వ్యక్తినే బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, గడిచిన పదేండ్లలో చూడని విధంగా నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షుడి ఎంపికలో తన ఉనికిని చాటుకోవడానికి, బీజేపీ నియంత్రణను తగ్గించడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మరుసటి ఏడాది దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడుతో పాటు పశ్చిమబెంగాల్‌లో, ఆ తర్వాతి ఏడాది సంఘ్ పరివార్‌కు అడ్డాలుగా పిలిచే యూపీ, గుజరాత్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌పై పట్టున్న విశ్వాసపాత్రుడిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో అత్యున్నత స్థాయి భేటీ జరిగింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ అగ్రనేత దత్తాత్రేయ హొసబాలే, ఆరెస్సెస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత నైపుణ్యాలు కలిగిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తుండగా, మోదీ-షా ద్వయం మెప్పు పొందిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ పరివారం పట్టుబడుతున్నది. గడిచిన పదేండ్లలో బీజేపీ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన వ్యక్తిగా కంటే మోదీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తిగా ఎక్కువగా పని చేసినట్టు ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, ఇప్పుడు ఎంపిక చేసే వ్యక్తి ప్రభుత్వం నీడలో కాకుండా స్వతంత్రంగా పనిచేయాలని సంఘ్ పరివార్ కోరుకుంటున్నది. అడ్మినిస్ట్రేటివ్, ఆర్గనైజేషనల్ స్కిల్స్ కలిగిన సంఘ్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ లేదా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లేదా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి సంజయ్ జోషీని బీజేపీ తర్వాతి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, దీనికి భిన్నంగా.. కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్ లేదా భూపేంద్ర యాదవ్ లేదా ధర్మేంద్ర ప్రధాన్‌ను అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టాలని బీజేపీ నాయకత్వం తలపోస్తున్నది. ఒకవేళ, దక్షిణాదికి అవకాశం ఇవ్వాలనుకుంటే.. తెలంగాణ నుంచి ఎవరో ఒకరికి లేదా మహిళకు అవకాశం కల్పించాలనుకుంటే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి పట్టం కట్టాలని బీజేపీ భావిస్తున్నది. కాగా యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు బీజేపీ అధ్యక్షులను నియమించాల్సి ఉన్నది. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై ఆరెస్సెస్, బీజేపీ మధ్య చర్చలు త్వరలోనే కొలిక్కివచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

# హెల్తీగా, ఫిట్‌గా ఉండాలని అనుకుంటున్నారా..



శారీరకంగా ఆరోగ్యంగా కనిపించడమే కాదు, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. హెల్తీగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి ఈ సింపుల్ టిప్స్ పాటించాలని నిపుణులు చెబుతున్నారు. వీటిని పాటించడం వల్ల వ్యాధులు శరీరానికి దూరంగా ఉంటాయని అంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు తరచూ అంటారు. ఆరోగ్యానికి మించిన సంపద ఏదీ లేదంటారు. కాబట్టి మీరు మీ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కేవలం శారీరకంగా ఆరోగ్యంగా కనిపించడమే కాకుండా, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ సింపుల్ టిప్స్ పాటించడం వల్ల హెల్తీగా, ఫిట్‌గా ఉండటమే కాకుండా వ్యాధులు శరీరానికి దూరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### సమతుల్య ఆహారం తీసుకోండి

మీరు రోజంతా తినే ఆహారం మీ శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఎల్లప్పుడూ సమతుల్య ఆహారం తీసుకోవడానికి ప్రయత్నించండి. మీ ఆహారంలో అన్ని విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు సమతుల్య పరిమాణంలో ఉండటం చాలా ముఖ్యం. దీనితో పాటు, రోజుకు కనీసం 4 లీటర్ల నీరు తాగాలి. మీ ఆహారంలో ఆకు కూరలు, తాజా పండ్లను చేర్చుకోండి. ఉదయం అల్పాహారం తప్పకుండా తీసుకోండి.

క్రమబద్ధమైన జీవనశైలి

ఆరోగ్యంగా ఉండటానికి, క్రమబద్ధమైన జీవనశైలిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. మీరు శారీరకంగా చురుకుగా ఉండాలంటే ఇంటి పనులలో సహాయం చేయాలి. ఎక్కువసేపు కూర్చోకుండా లేదా నిద్రపోకుండా ఉండటానికి ప్రయత్నించండి. ఎందుకంటే ఇది ఊబకాయానికి దారితీస్తుంది. అనేక వ్యాధులకు కారణమవుతుంది. ప్రతిరోజూ ఉదయం లేవడం, పళ్ళు తోముకోవడం, స్నానం చేయడం, పోషకమైన ఆహారం తినడం చాలా కష్టమైన పనిలా అనిపించవచ్చు, కానీ శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. మీరు క్రమం తప్పకుండా స్నానం చేయాలి, మీ గోళ్లను కత్తిరించి శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రతిరోజూ 7 గంటలు నిద్రపోవాలి.

### క్రమం తప్పకుండా వ్యాయామం

చాలా మంది ఎక్కువగా ఒత్తిడికి గురవుతుంటారు. ఇది అనేక రకాల అనారోగ్యాలకు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా, ప్రాణాయామం చేయడం ద్వారా, మీరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలరు.

### ఆరోగ్య పరీక్షలు

ఆరోగ్యంగా ఉండటానికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఈ విధానం వల్ల ఏదైనా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. సరైన సమయంలో చికిత్స తీసుకోని ఆరోగ్యంగా ఉండవచ్చు.

### మత్తు పదార్థాలు మానేయండి

ధూమపానం లేదా మద్యం సేవించడం వల్ల మీ ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బతింటాయి. ఇది మాత్రమే కాదు, ధూమపానం మీ చర్మాన్ని కూడా దెబ్బతీస్తుంది, దీని కారణంగా మీరు సమయానికి ముందే వృద్ధాప్యంగా కనిపించడం ప్రారంభిస్తారు. కాబట్టి అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.

### మానసిక ఆరోగ్యం

ఒక వ్యక్తి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే పూర్తి ఆరోగ్యంతో ఉన్నాడని అర్థం. అప్పుడే మీరు ఏ పని అయినా చేసుకోగలరు. కాబట్టి మీరు సానుకూలంగా ఆలోచించి ధ్యానం చేయండి. ఇలా చేయడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.

# ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే

# 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



మీరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి పండు తింటే అది శరీరానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం నుండి ఆధునిక శాస్త్రం వరకు ఉదయం పూట సూపర్ ఫుడ్‌గా బొప్పాయిని పరిగణిస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా చర్మం, బరువు, రోగనిరోధక వ్యవస్థ, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి కూడా రక్షిస్తుంది. బొప్పాయిలో ఉండే ఎంజైమ్‌లు, ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి శక్తి కేంద్రంగా పనిచేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

### 1. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది

బొప్పాయిలో 'పపైన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఆహారాన్ని త్వరగా, బాగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకం, గ్యాస్ లేదా అజీర్ణంతో బాధపడుతుంటే ఉదయం బొప్పాయి తినడం వల్ల ఉపశమనం పొందుతారు.

### 2. బరువు తగ్గడానికి ఉపయోగం

బొప్పాయిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది మళ్లీ మళ్లీ తినాలనే కోరికను నిరోధిస్తుంది. దీని జీర్ణ ఎంజైములు కొవ్వు విచ్ఛిన్నానికి కూడా సహాయపడతాయి.

### 3. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది

బొప్పాయిలో విటమిన్లు ఎ, సి, ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని పోషిస్తాయి. ఉదయం దీనిని తీసుకోవడం వల్ల చర్మం లోపలి నుండి శుభ్రమవుతుంది. తద్వారా మొటిమలు, మచ్చలు, పొడిబారడం తొలగిపోతుంది.


### 4. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది

ఈ పండులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు తగ్గుతాయి.

### 5. క్యాన్సర్ నుండి రక్షణ

బొప్పాయిలో ఉండే లైకోపీన్, ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇవి క్యాన్సర్ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి.

# మళ్లీ జన్మనిచ్చారు



బిడ్డకు జన్మనివ్వడంతో తన జన్మ తరించిందని భావిస్తుంది అమ్మ. ఆ బిడ్డకు గోరంత కష్టం వచ్చినా కొండంత బాధపడిపోతుంది. చిన్నగా నసిగినా పెద్దగా ఆందోళన చెందుతుంది. అదే బిడ్డకు ప్రాణాల మీదికి వచ్చిందంటే.. అమ్మ దుఃఖం కట్టలు తెచ్చుకుంటుంది. దేవుళ్లను నిలదీస్తుంది. అవసరమైతే.. అపర సంజీవనిగా మారి ఆయువు పోస్తుంది. అలాంటి తల్లులే వీళ్లు. కిడ్నీలు విఫలమై మంచానికి పరిమితమైన తమ బిడ్డలకు తమ కిడ్నీ ప్రసాదించి పునర్జన్మనిచ్చారు. కొడిగడుతున్న వారి బతుకులకు ఊపిరులూదారు. అమ్మదనానికి అసలైన చిరునామాగా నిలిచిన షకీలా ఖాన్, రాజ్యలక్ష్మి, కల్యాణి ద్విభాష్యం, నిర్మలను జిందగీ పలకరించింది. ఆ విశేషాలే ఇవి..

బిడ్డకంటే ఏం ఎక్కువ?




నా కూతురు వసంతకు మూడేండ్ల కిందట సుస్తీ చేసింది. రోజుల వ్యవధిలోనే బాగా నీరసించి పోయింది. దవాఖానకు తీసుకెళ్లాం. వైద్యులు పరీక్షలు చేసి.. అమ్మాయి కిడ్నీలు దెబ్బతిన్నాయని చెప్పారు. మాట వినగానే కాళ్ల కింద భూకంపం వచ్చినంత పనైంది. పగవాడికి కూడా రావొద్దనుకునే కష్టం నా బిడ్డకు వచ్చిందని తల్లడిల్లిపోయాను. తనను కాపాడాలని మొక్కని దేవుళ్లు లేరు. ఆ దేవుడి మీదే భారం వేసి ఎనిమిది నెలలపాటు డయాలసిస్ చేయించాం. మా అల్లుడే దగ్గరుండి ఆమెను చూసుకున్నాడు. నా కూతురు అవస్థ చూసి నేను కుమిలిపోయేదాన్ని. కిడ్నీ మార్పిడి ఒక్కటే పరిష్కారం అని వైద్యులు చెప్పారు. దగ్గరి రక్త సంబంధీకులు కిడ్నీ దానం చేస్తే మంచిదని సూచించారు. ఆ మాట వినగానే నా కిడ్నీ ఇవ్వడానికి సిద్ధపడ్డాను. ఇంట్లోవాళ్లు కూడా నా నిర్ణయానికి మద్దతుగా నిలిచారు. శస్త్రచికిత్స చేసి నా కిడ్నీ కూతురుకు అమర్చారు. ప్రస్తుతం తన ఆరోగ్యం కుదుటపడింది. నేను కూడా బాగానే ఉన్నా. కన్నబిడ్డ ఆరోగ్యం కన్నా.. ఏ తల్లి మాత్రం ఏం కోరుకుంటుంది.

### పెండ్లికి ముందు పిడుగు

వ      రా      ది హైదరాబాద్. నా కూతురు పేరు లక్ష్మీభావజ. ఆ రోజు నా బిడ్డ పుట్టినరోజు. వేడుకగా జరుపుకొంటున్నాం. అప్పటికి కొన్నాళ్ల ముందే నా కూతురు పెండ్లి నిశ్చయమైంది. ముహూర్తాలు కూడా పెట్టుకున్నాం. ఇంట్లో అంతా సందడే! అలాంటి ఆనందకర సమయంలో ఉన్నట్టుండి నా కూతురు అనారోగ్యానికి గురైంది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాం. వెంటనే ఐసీయూకి షిఫ్ట్ చేయాలన్నారు వైద్యులు. నాకేం పాలుపోలేదు. ఏవో కొన్ని పరీక్షలు చేశారు. కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పగానే నా ప్రాణం పోయినంత పనైంది.

ఆ

'కిడ్నీ మార్పిడి చేస్తే మీ అమ్మాయికి ఏ ఆపదా లేద'ని డాక్టర్లు చెప్పడంతో కాస్త ఊరట చెందాను. మా ఆయన కిడ్నీ ఇవ్వడానికి ముందుకువచ్చారు. అయితే అది మ్యాచ్ కాదని వైద్యులు చెప్పడంతో నా కిడ్నీ ఇవ్వడానికి సిద్ధపడ్డాను. పరీక్షల తర్వాత శస్త్రచికిత్స చేశారు. అమ్మాయి ఆస్పత్రిలో చేరిందని తెలియగానే మా కాబోయే వియ్యాలవారు కూడా మాకు అండగా నిలిచారు. మాకు భరోసా ఇచ్చారు. రెండేండ్లపాటు ఆగారు. కిడ్నీ మార్పిడి తర్వాత ఆరు నెలల్లో పూర్తిగా కోలుకున్నాం. నేను తిరుమల వెళ్లి అలిపిరి నుంచి కాలినడకన స్వామిని దర్శించుకున్నా. అరుణాచలం గిరి ప్రదక్షిణ కూడా చేశాను. ఇప్పుడు ఇద్దరికీ ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు. మా అమ్మాయి, అల్లుడు జర్మనీలో హాయిగా ఉంటున్నారు. నా బిడ్డ సంతోషం కోసం తల్లిగా ఆ మాత్రం చేయలేనా!

కల్యాణి ద్విభాష్యం

### నీకేం కానివ్వనంది..

ఆ క్షణంలో అమ్మ లేకుంటే నా పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకుంటేనే భయంగా ఉంది. మాది గుంటూరు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా. పీజీలో ఉంటున్నా. హాస్టల్ ఫుడ్ పడకపోవడం, బయట ఫాస్ట్‌ఫుడ్, లైఫ్‌స్టయిల్ వీటన్నిటి కారణంగా నాకు తెలియకుండానే ఆరోగ్యం క్షీణించింది. అప్పుడప్పుడు వాంతులు, విరేచనాలు అయ్యేవి. కరోనా లాక్‌డౌన్ టైమ్‌లో వైద్యులను సంప్రదించాను. పరీక్షలు చేసి కిడ్నీలు దెబ్బతిన్నాయని చెప్పారు. ఆ మాట వినగానే చాలా కుంగిపోయాను. ఇక నేను బతకను అనుకున్నాను. నైరాశ్యంలో కూరుకుపోయిన నాకు అమ్మ షకీలా ఖాన్ అండగా నిలిచింది. 'నేను ఉన్నంతవరకు నీకేం కానివ్వను' అని భరోసా ఇచ్చింది. తన కిడ్నీ ఇవ్వడానికి ముందుకొచ్చింది. నెల రోజులపాటు అమ్మకు రకరకాల పరీక్షలు చేశారు. శస్త్రచికిత్స చేసి అమ్మ కిడ్నీ నాకు అమర్చారు. జన్మ ఇచ్చినందుకే తల్లికి జీవితకాలం రుణపడాలి. అలాంటిది తన ప్రాణాలను పణంగా పెట్టి నాకు మరో జన్మ ప్రసాదించిన మా అమ్మకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలను. ఇప్పుడు నేను తీసుకుంటున్న ప్రతిశ్వాస అమ్మ మళ్లీ ప్రసాదించిందే! ఈ బతుకంతా అమ్మకే అని ఫిక్సయ్యాను.

### నా బిడ్డను కాపాడుకుంటా..

నా చిన్నకొడుకు సాయి యశేశ్‌కు పదేండ్లు ఉన్నప్పుడే కిడ్నీలు దెబ్బతిన్నాయని వైద్యులు చెప్పారు. ఆ విషయం తెలియగానే కుటుంబమంతా విషాదంలో మునిగిపోయాం. ఇంత చిన్నవయసులో డయాలసిస్ చేస్తే ఇబ్బందని చెప్పడంతో వెంటనే నా కిడ్నీని తనకు ఇచ్చాను. అప్పటినుంచి వాడి ఆరోగ్యం కుదుటపడింది. వాడి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాను. కరోనా ప్రభావం మూలాన నా కొడుకు ఆరోగ్యం క్షీణించింది. అది మళ్లీ వాడి కిడ్నీలపై ప్రభావం చూపింది. ఈసారి ఇంట్లోవాళ్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా కూడా నా కొడుకు వద్దని డయాలసిస్ చేయించుకుంటున్నాడు. నేను జన్మనిచ్చిన నా బిడ్డను కాపాడుకోవడం నా కర్తవ్యం.

# చెట్లు మాత్రమే ఆక్సిజన్ ఇస్తాయనుకోకండి..!

# అంతకు మించి ఇవి కూడా..!



ఈ భూమిపై ఆక్సిజన్ ఎలా లభిస్తుంది? ఇంకెలా? చెట్లు, అడవులవల్లే కదా అంటుంటారు చాలా మంది. కానీ అంతకు మించి ఈ వాయువును విడుదల చేసే వనరులు కూడా ఉన్నాయని మీకు తెలుసా? అవేవో కాదు, సముద్రాలు. మనం శ్వాసించే ఆక్సిజన్‌లో 80 శాతం వరకు వీటి ద్వారానే లభిస్తుందని, సముద్రాల్లోని ఫైటో ప్లాంక్టన్ వంటి సూక్ష్మజీవులే ఇందుకు ప్రధాన కారణమని నాసా, నేషనల్ ఓషనోగ్రఫిక్ అట్మాస్ఫెరిక్ అడ్మినిస్ట్రేషన్ పరిశోధనలు పేర్కొంటున్నాయి.

### వరల్డ్స్ బెస్ట్ ప్రీ వెడ్డింగ్ ఫోటో షూట్.. శివపార్వతుల పెళ్లి చూస్తున్నట్లే ఉందంటున్న నెటిజన్లు.. ఆ ఆలోచనే అద్భుతం గురూ..(వీడియో)



పరిశోధనల ప్రకారం.. సముద్రాల్లోని ఫైటోప్లాంక్టన్ సైనో బ్యాక్టీరియా , సముద్ర పాచి వంటి సూక్ష్మ జీవులు ఆక్సిజన్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ చిన్న చిన్న జీవులు సముద్ర ఉపరితలంపై తేలుతూ.. సూర్యకాంతిని ఉపయోగించుకొని ఫొటోసింథెసిస్ ప్రాసెస్ ద్వారా ఆక్సిజన్ ను ప్రొడ్యూస్ చేసి, రిలీజ్ చేస్తాయి. అంతేకాదు ఇవి కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి, ఆక్సిజన్‌ను విడుదల చేయడం విశేషం. భూమిపై మానవులు, ఇతర జీవుల మనుగడకు ఈ ప్రక్రియ చాలా అవసరం అంటున్నారు శాస్త్రవేత్తలు.

### వధువు ఉండదు.. వరుడు ఉండడు.. పెళ్లి మాత్రం జరుగుతుంది.!

ఫైటో ప్లాంక్టన్ సూక్ష్మ జీవులు సముద్రాల్లోనే అత్యధికంగా ఉండటంవల్ల చెట్లతో పోలిస్తే ఇక్కడే ఎక్కువ మొత్తంలో ఆక్సిజన్ ఉత్పత్తి అవుతున్నట్లు పరిశోధకులు పేర్కొంటున్నారు. అమెజాన్ వంటి అడవులు ఆక్సిజన్ ఉత్పత్తిలో ముఖ్యమైనవే, అయినప్పటికీ అవి సుమారు 20% ఆక్సిజన్‌ను మాత్రమే అందిస్తాయని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. పైగా భూమిలో 71% వైశాల్యంలో సముద్రాలే విస్తరించి ఉండటం, ఫైటోప్లాంక్టన్ వంటి సూక్ష్మ జీవులకు నిలయంగా మారడం కారణంగా అడవులకంటే కూడా ఎక్కువగా (80 %) ఆక్సిజన్ ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. సముద్ర ఆహార గొలుసులోనూ ఫైటోప్లాంక్టన్ సూక్ష్మ జీవులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే ఇవి ఇతర సముద్ర జీవులకు ఆహార వనరులుగా ఉపయోగపడతాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 22 - 05 - 2025

## బాప్‌రే.. పరగడుపునే బెల్లం తింటే ఇన్ని లాభాలా..? అస్సలు ఊహించలేరు..



ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొద్దిగా బెల్లం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఖాళీ కడుపుతో కాస్త బెల్లం తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్తున్నారు నిపుణులు. జీర్ణ సమస్యలు దూరమవుతాయి. శరీరంలోని టాక్సిన్లు బయటకు వెళ్లడంలో హెల్ప్ చేస్తుంది. దీనిలోని ఐరన్, జింక్, సెలెనియం వంటి మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలోని పోషకాలు అనేక సమస్యలను దూరం చేస్తాయి. అవేంటో తెలుసుకుందాం. ఉదయాన్నే బెల్లం తినటం వల్ల మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడేవారు గోరువెచ్చని నీటితో బెల్లం తీసుకుంటే మంచిది. ఇది లివర్?ని డీటాక్స్ చేసి.. కాలేయంలోని ఫ్లష్?ని, టాక్సిన్లను బయటకు పంపేస్తుంది. ఖాళీ కడుపుతో బెల్లం తీసుకోవటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ లెవెల్స్?ని పెంచి.. ఎనిమియా సమస్యల నుంచి దూరం చేస్తుంది. సహజమైన కార్బ్స్ శరీరానికి అందుతాయి. ఇవి శరీరానికి మంచి ఎనర్జీని అందిస్తాయి. దంతాల ఆరోగ్యాన్ని కాపాడటంలో బెల్లం సహాయపడుతుంది. దీనిలోని కాల్షియం దంతక్షయం ఏర్పడకుండా రక్షిస్తుంది. చిగుళ్లను బలంగా మారుస్తుంది. బెల్లంలో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మలబద్ధకం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు ఏర్పడుకుండా కాపాడుతాయి. కొంతమందికి ఉదయం లేవగానే వాంతులు, వికారం వంటి సమస్యలు ఏర్పడుతుంటాయి. వీటి నుంచి బయటపడేందుకు బెల్లం తినడం మంచిది. ఉదయాన్నే 5 నుంచి 10 గ్రాముల బెల్లం తీసుకోవచ్చు. రెగ్యులర్?గా తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. ఎక్కువ బెల్లం తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. కడుపు ఉబ్బరం కూడా అవుతుంది. చలికాలంలో లేదా చల్లగా ఉన్న సమయాల్లో బెల్లం తింటే మంచి ప్రయోజనాలు పొందవచ్చు. నడుము, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి బాధపడేవారు ఉదయం కొద్దిగా బెల్లం తినడం అలవాటు చేసుకోండి. ఇది బెల్లీ ఫ్యాట్ కరిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. కొందరు ఉదయం లేవగానే తలనొప్పితో బాధపడుతుంటారు. ఇలాంటి వారు రోజూ బెల్లం తినడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. జుట్టు రాలడం సమస్య ఎక్కువగా ఉన్నవారు ఉదయం పూట బెల్లం తినడం అలవాటు చేసుకోండి. దీనిలోని పోషకాలు జుట్టును ఒత్తుగా పెరిగేలా చేస్తాయి. బెల్లంలో ఐరన్, కాల్షియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. బెల్లంలోని పోషకాలు చర్మంపై ముడతలు, మచ్చలు ఏర్పడకుండా కాపాడుతుంది. తద్వారా వయసు పెరిగినా యవ్వనంగా కనిపిస్తారు.

## చియా సీడ్స్ రోజూ తింటున్నారా..? నెల రోజుల్లో మీ శరీరంలో జరిగేది ఇదే..!



చియా సీడ్స్‌లో ఉండే కాల్షియం, బోరాన్ ఎముకల ధృడత్వానికి తోడ్పడుతుంది. రోజుకు ఒకటిన్నర టీ స్పూనుల చియా సీడ్స్ అరకప్పు నీటిలో రెండు గంటల పాటు నానబెట్టి ఆహారంతో పాటు తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. పాలు, బియ్యం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పాలతో అన్నం వండుకుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి వివిధ ప్రయోజనాలు లభిస్తాయి. చియా సీడ్స్.. ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పొందిన బెస్ట్ వెయిట్ లాస్ ఆహారం. చిన్నగా నల్లని రంగులో ఉండే చియా సీడ్స్..పోషకాల ఖజానాగా చెబుతారు. వీటిని ఆహారంలో భాగంగా తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చియా సీడ్స్‌లో శరీరానికి రోజువారీ కావాల్సిన కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్, కొవ్వులు పుష్కలంగా లభిస్తాయి. ఛియా సీడ్స్‌లో విటిమన్ ఏ,బి,ఇ, డితో పాటు నియాసన్, థియామిన్, కాల్షియం, పొటాసియం, ఫాస్పరస్, కాపర్, జింక్ మాంగనీస్, ఐరన్, అయోడిన్, సల్ఫర్ ఉంటాయి. చియా సీడ్స్‌లో నాచురల్ ఫెనొలిక్ అత్యంత శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ వ్యాధుల నుంచి చర్మాన్ని మరమ్మత్తు చేసి ముడతలు పడకుండా కాపాడుతుంది. చియా సీడ్స్ ఆహారంలో తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ఫైబర్ త్వరగా ఆకలి తీరేలా చేస్తాయి. చియా సీడ్స్ వల్ల శరీర బరువు క్రమంగా తగ్గించుకోడానికి దోహదం చేస్తాయి. చియా సీడ్స్‌లో ఉండే ఫైబర్ ఆరోగ్యానికి సహాయకారులైన బాక్టీరియాకు ఆహారంగా పనిచేసి జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. చియా సీడ్స్‌లో లినో లెనిక్ యాసిడ్ అనే ఫాటీ యాసిడ్ కొవ్వులో మాత్రమే కరిగే గుణం ఉన్న ఏ,డి,ఇ,కె విటమిన్లను శరీరం సక్రమంగా వినియోగించుకునేలా చేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పరిమాణం సొలమన్ చేపల్లో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ కంటే అధికంగా ఉంటుంది. చియా సీడ్స్‌లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలో కణాల వాపును, అధిక రక్తపోటును, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ఆల్ఫాలిపోయిక్ యాసిడ్ స్త్రీలలో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్, సెర్వైకల్ క్యాన్సర్‌లను నివారించడానికి ఉపకరిస్తాయి. చియా సీడ్స్ శరీరంలో జీవ క్రియ పెంచడం ద్వారా బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించి అనేక వ్యాధుల నుంచి రక్షిస్తుంది.

**ఏం తిన్న అసిడిటీ వదలడం లేదా..? ఇది తాగితే శాశ్వత పరిష్కారం..!**

చియా సీడ్స్‌లో ఉండే కాల్షియం, బోరాన్ ఎముకల ధృడత్వానికి తోడ్పడుతుంది. రోజుకు ఒకటిన్నర టీ స్పూనుల చియా సీడ్స్ అరకప్పు నీటిలో రెండు గంటల పాటు నానబెట్టి ఆహారంతో పాటు తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. పాలు, బియ్యం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పాలతో అన్నం వండుకుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి వివిధ ప్రయోజనాలు లభిస్తాయి.

## అదిరిపోయే కాంబినేషన్



అందాన్ని రెట్టింపు చేసే ఆభరణాల ఎంపికలో అతివల అభిరుచే వేరు! ఒక్కొక్కరూ ఒక్కో రకమైన నగలను ఇష్టపడతారు. అంతేకాదు వేడుకకు తగ్గట్టు డిఫరెంట్ కాంబినేషన్స్ సెట్ చేసుకుంటారు. కొందరు సంప్రదాయ దుస్తులపైన భారీ ఆభరణాలు ఇష్టపడితే, మరికొందరు ఆధునిక దుస్తులపైన తేలికపాటి నగలను అలంకరించుకుని మురిసిపోతారు. అదేవిధంగా ఆభరణాల తయారీలోనూ రకరకాల కాంబినేషన్లు జిగేల్ మంటున్నాయి. రత్నాలు, ముత్యాలు పొదిగిన బంగారం, వెండి, రోజ్ గోల్డ్ కాంబినేషన్ జువెలరీ విశేషాలు ఇవి.. వివిధ రకాల ఆభరణాల తయారీలో వాడే బంగారం, వెండి లాంటి లోహాలతోపాటు వజ్రాలు, పగడాలు, ముత్యాలు ఇలా నానాజాతి రత్నాలు కలిపి తయారు చేసే ఆభరణాలను కాంబినేషన్ జువెలరీ అంటారు. సంప్రదాయంతోపాటు ఆధునికతను కలబోసిన ఈ నగలు ఈతరం మహిళలను అమితంగా ఆకర్షిస్తున్నాయి. వీటి తయారీలో బంగారం ప్రధాన లోహం. దీనికి వెండి, ప్లాటినం, రోజ్ గోల్డ్, రాగి లాంటి ఇతర లోహాలనూ జోడిస్తున్నారు. ఆపై రూబీ, ఎమరాల్డ్, సఫైర్ వంటి రత్నాలు, ముత్యాలు, కుందన్లను పొదిగి రకరకాల డిజైన్లలో అందమైన ఆభరణాలుగా మలుస్తున్నారు.

01

ఈ నగల్లో కొన్ని కాంబినేషన్లు అత్యంత ఆదరణ పొందుతున్నాయి. కుందన్లు పొదిగిన బంగారు ఆభరణాలు సంప్రదాయ వేడుకల్లో అగ్రపీఠం అందుకుంటున్నాయి. వజ్రాలు పొదిగిన నాజూకు నగలను నవ యువతులు తెగ ఇష్టపడుతున్నారు. రోజ్ గోల్డ్, బంగారం కలిపి చేసే బ్రేస్‌లెట్స్, ఉంగరాలు వెస్ట్రన్‌వేర్‌పై చక్కగా సరిపోతాయి. ముత్యాలు, రత్నాలతో ముస్తాబైన పెండెంట్లు బంగారు హారాలతో జతకట్టి ఆకట్టుకుంటున్నాయి. కాంబినేషన్ ఆధారంగా ఈ ఆభరణాలు అన్ని ధరల్లో అందుబాటులో ఉన్నాయి. వెండి, రోజ్ గోల్డ్ నగలు సరసమైన ధరల్లో లభ్యమవుతున్నాయి. ఈ నగలను సున్నితమైన వస్త్రంతో శుభ్రం చేయాలి. రత్నాలు, ముత్యాలు పొదిగి ఉండటం వల్ల కెమికల్స్, పర్ఫ్యూమ్స్ నుంచి వీటిని దూరంగా ఉంచడం అవసరం. అంతేకాదు వీటిని వేర్వేరు డబ్బాల్లో, పాకెట్స్‌లో భద్రపరచాల్సి ఉంటుంది.

## ట్రైన్ టికెట్ ధరకే ఫ్లైట్ జర్నీ.. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బంపర్ ఆఫర్



ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లాష్ సేల్‌లో కేవలం రూ. 1300కే విమాన టికెట్లను అందిస్తోంది, దీంతో పాటు ఎలాంటి కన్వీనియెన్స్ ఫీజు లేకుండా ప్రయాణికులకు అవకాశం కల్పిస్తోంది. ఈ ప్రత్యేక ఆఫర్ కేవలం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసే వారికి మాత్రమే వర్తిస్తుంది. ఈ సీమిత కాల ఆఫర్ కింద టికెట్ బుకింగ్ ఇప్పటికే మొదలైంది, మే 18 వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. తక్కువ ధరలో విమాన ప్రయాణం చేసే ఈ అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ప్రయాణికులు ఉత్సాహంగా టికెట్లు బుక్ చేస్తున్నారు. విమాన ప్రయాణికులకు శుభవార్త. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులను ఆకర్షించేందుకు ప్రత్యేక తగ్గింపు ధరలను ప్రకటించింది. కేవలం రూ. 1300 ప్రారంభ ధరతో టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయని సంస్థ తెలిపింది. ఈ 'ఫ్లాష్ సేల్' ద్వారా పరిమిత కాలానికి మాత్రమే తక్కువ ధరలో ప్రయాణించే అవకాశం లభిస్తుంది. ప్రముఖ విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తెచ్చింది. వివిధ గమ్యస్థానాలకు వెళ్లే విమాన టిక్కెట్లపై భారీ తగ్గింపును అందిస్తోంది. ఈ సేల్‌లో టిక్కెట్ల ధరలు కేవలం రూ. 1300 నుండి ప్రారంభమవుతుండటంతో, విమాన ప్రయాణం చేయాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశం ఈ ప్రత్యేక ఆఫర్ పరిమిత కాలం వరకే అందుబాటులో ఉంటుందని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ స్పష్టం చేసింది. ప్రయాణికులు త్వరగా స్పందించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఈ తగ్గింపు ధరలు ఎప్పటి వరకు అందుబాటులో ఉంటాయనే దానిపై సంస్థ త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించనుంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తీసుకువచ్చిన ఈ ఆకర్షణీయమైన ఆఫర్, సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. తక్కువ ధరల కారణంగా ఎక్కువ మంది ప్రయాణికులు విమాన ప్రయాణం వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. కాబట్టి, మీరు కూడా తక్కువ ఖర్చుతో విమానంలో ప్రయాణించాలని భావిస్తున్నట్లయితే, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యొక్క ఈ ప్రత్యేక ఆఫర్‌ను పరిశీలించడం మంచిది. మరిన్ని వివరాలు మరియు టిక్కెట్ల బుకింగ్ కోసం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.

## చర్మం పొడి బారి ఇబ్బంది పెడుతోందా.. ఇంట్లోని వస్తువులతో ఈ చిట్కాలు ట్రై చేసి చూడండి..







కొంతమంది చర్మం పొడిగా ఉంటుంది. ఇటువంటి చర్మం గలవారు చర్మ సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చిన్న వయసులోనే ముడతలు వచ్చే అవకాశం ఉంది. కనుక చర్మంలో తేమను కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఈ రోజు పొడి చర్మానికి జీవం పోసే 6 సహజ పదార్థాల గురించి తెలుసుకుందాం.. అవి చర్మాన్ని వెన్నలా మృదువుగా చేస్తాయి. పొడి చర్మం చాలా సాధారణ సమస్య. ఇటువంటి చర్మం కలవారు ఏ సీజన్ లోనైనా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో కూడా వీరు చర్మం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఇటువంటి చర్మం ఉన్నవారు ముఖం నుంచి చేతులు కాళ్ళ వరకు ముడతలతో కనిపిస్తుంది. చర్మంలో తేమ లేనప్పుడు.. చర్మం చాలా బిగుతుగా ముడతలతో నిండి పోతుంది. అందువల్ల, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే.. అకాల వృద్ధాప్యం కూడా సంభవించవచ్చు. పొడి చర్మానికి తగిన విధంగా పోషణ తీసుకోవడం చాలా ముఖ్యం. దీనితో పాటు హైడ్రేషన్ గా ఉంచుకోవడానికి పుష్కలంగా నీరు త్రాగడం, ఆరోగ్యకరమైన పానీయాలు తీసుకోవడం, నీరు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుతం పొడి చర్మంలో తేమను నిర్వహించడానికి, చర్మాన్ని పోషించడానికి పనిచేసే కొన్ని పదార్థాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. ఎవరైనా పొడి చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. కఠినమైన సబ్బు ఉపయోగించరాదు. వేడి నీటితో స్నానం చేయరాదు. ఇలా చేయడం వలన చర్మం మరింత పొడిగా మారుతుంది. పొడి చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోకపోతే చాలా సార్లు చర్మంపై గీతలు ,పగుళ్లు వంటి సమస్యలు కూడా వస్తాయి. పొడి చర్మాన్ని మృదువుగా మార్చే అద్భుతమైన పదార్థాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. కలబంద: కలబంద చర్మంపై అద్భుతమైన ప్రభావాలను చూపుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. పొడి చర్మం ఉన్న వారు అలోవెరా జెల్‌లో విటమిన్ ఇ క్యాప్సూల్స్ కలిపి ప్రతిరోజూ అప్లై చేయండి. ఇది మచ్చలను తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది.

**శని జయంతి రోజున చేయాల్సిన పనులు చేయకూడని పనులు ఏమిటంటే**

బాదం నూనె: బాదం నూనె కూడా చర్మానికి చాలా మంచిది. పొడి చర్మం ఉంటే, ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు బాదం నూనెను రాయండి. ఇందులో విటమిన్ ఇ కూడా ఉంది. ఇది చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది చర్మ ఛాయను మెరుగుపరుస్తుంది. నిస్తేజంగా ఉన్న చర్మానికి కొత్త జీవాన్ని తెస్తుంది. ఈ స్క్రబ్ ని అప్లై చేయండి: పొడి చర్మం కారణంగా, మృతకణాలు పేరుకుపోతాయి. వీటిని స్క్రబ్బింగ్ ద్వారా తొలగించాల్సి ఉంటుంది. చర్మంలో తేమను కాపాడుకోవడానికి, రంధ్రాలను లోతుగా శుభ్రపరిచే బాదం స్క్రబ్‌ను తయారు చేసుకోవచ్చు. దీని కోసం, బాదం పొడి, తేనె, పెరుగు, లవంగాల పొడి కలపండి. ఈ మిశ్రమంతో చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయండి. దేశీ నెయ్యి: చర్మానికి పోషణ ఇవ్వడానికి దేశీ నెయ్యిని ఉపయోగించవచ్చు. ఇది చర్మాన్ని లోతుగా తేమగా ఉంచుతుంది. ఇది సరళంగా చేస్తుంది. తద్వారా ముడతలు, సన్నని గీతలు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. కొబ్బరి నూనె: చర్మం పొడిగా ఉంటే ముఖం, మెడ, చేతులు, కాళ్ళను వారానికి కనీసం మూడు సార్లు కొబ్బరి నూనెతో మసాజ్ చేయండి. ఇది చర్మాన్ని లోతుగా పోషించి మృదువుగా చేస్తుంది. కొబ్బరి నూనె అనేక ఇతర చర్మ సమస్యలను తొలగించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఏ ఫేస్ ప్యాక్ అప్లై చేయాలంటే.. చర్మం పొడిగా ఉంటే పెరుగు, తేనె, చిటికెడు పసుపు, గంధపు పొడి, రోజ్ వాటర్, కలబంద జెల్, గ్లిజరిన్ కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోండి. ఈ ప్యాక్‌ను ముఖంపై 20 నిమిషాలు అప్లై చేసి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండుసార్లు చేయడం వలన చర్మానికి మేలు చేస్తుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా చేయడమే కాదు మీ రంగును మెరుగుపరుస్తుంది. సహజమైన మెరుపును తెస్తుంది. ఈ ప్యాక్ టానింగ్ తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

## భారత్ పాక్ దేశాల బోర్డర్‌లో ఉన్న ఈ గ్రామం భూలోక స్వర్గం.. రెండు గ్రామాలను కలిపే నది











భారతదేశంలో చూడదగ్గ అందాలతో అలరించే ప్రదేశాలు చాలా ఉన్నాయి. ఈ ప్రదేశాలు మీకు ఒక కలల ప్రపంచంలా అనిపిస్తాయి. మీరు కూడా ఈ వేసవిలో హిల్ స్టేషన్‌కి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే.. ఈ రోజు మేము ఒక భూతల స్వర్గపు ప్రదేశం గురించి కనుగొన్నాము. ఈ ప్రదేశం చాలా అందంగా ఉంటుంది. ఒక్కసారి ఇక్కడకు వెళ్తే.. తిరిగి రావాలని మీకు అనిపించదు. ఆ హిల్ స్టేషన్ భారతదేశం.. పాకిస్తాన్ మధ్య ఉన్న అందమైన గ్రామం భూతల స్వర్గం అని చెప్పవచ్చు. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది.

1 / 8

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

2 / 8

జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు

3 / 8

భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు. భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు.

4 / 8

భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది.

5 / 8

ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు. ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు.

6 / 8

ఈ లోయ గుండా కిషన్ గంగా నది ప్రవహిస్తుంది. ఇది ఈ ప్రాంత అందాన్ని మరింత పెంచుతుంది. నదిలోని స్వచ్ఛమైన,చల్లని నీరు స్ఫటిక నీలం రంగులో కనిపిస్తుంది. దీని ఒడ్డున కూర్చుని సూర్యాస్తమయాన్ని చూడటం ఒక చిరస్మరణీయ అనుభవంగా మారుతుంది. ఈ లోయ గుండా కిషన్ గంగా నది ప్రవహిస్తుంది. ఇది ఈ ప్రాంత అందాన్ని మరింత పెంచుతుంది. నదిలోని స్వచ్ఛమైన,చల్లని నీరు స్ఫటిక నీలం రంగులో కనిపిస్తుంది. దీని ఒడ్డున కూర్చుని సూర్యాస్తమయాన్ని చూడటం ఒక చిరస్మరణీయ అనుభవంగా మారుతుంది.

7 / 8

కరణ్ వ్యాలీకి సమీప విమానాశ్రయం శ్రీనగర్. ఇది ఇక్కడి నుంచి దాదాపు 110 కి.మీ. దూరంలో ఉంది. మీరు శ్రీనగర్ నుంచి కుప్వారాకు టాక్సీ లేదా స్థానిక రవాణా ద్వారా ప్రయాణించవచ్చు. దీని తరువాత కుప్వారా నుంచి కొండ రోడ్ల ద్వారా వాహనాల ద్వారా చేరుకోవచ్చు. ఆ దారి కొంచెం కష్టమే.. అయితే అక్కడికి చేరుకున్నప్పుడు మీ అలసట అంతా మర్చిపోతారు. ఈ ప్రదేశం %వాఘా% కి సమీపంలో ఉంది.. కనుక ఇక్కడికి వెళ్లే ముందు స్థానిక గైడ్ అనుమతి, సహాయం తప్పనిసరి. ముందు స్థానిక గైడ్ అనుమతి, సహాయం తప్పనిసరి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 22 - 05 - 2025

## బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు.. తులం ఎంత ఉందంటే..



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ.. స్వల్పంగా పెరుగుతూ వచ్చాయి.. వాస్తవానికి అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి. 20 మే 2025 మంగళవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.95,520 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,560 గా ఉంది. వెండి కిలో ధర రూ.98,100 లుగా ఉంది. తులం బంగారంపై రూ.10, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,710, 24 క్యారెట్ల ధర రూ.95,670 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల రేటు రూ.95,520 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

## ఆర్థిక సంక్షోభం రాబోతుంది.. జాగ్రత్త పడండి! రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత హెచ్చరిక



రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి రాబోయే ప్రపంచ ఆర్థిక సంక్షోభం గురించి తాజాగా హెచ్చరిక జారీ చేశారు. ఆర్థిక చరిత్రలో కీలకమైన క్షణాలను కియోసాకి ఎత్తి చూపారు. కియోసాకి ప్రకారం.. ఈ పెరుగుతున్న సమస్యలకు మూలం 1971 నాటిది. అప్పటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ యూఎస్ డాలర్‌ను బంగారు ప్రమాణం నుండి తొలగించినప్పుడు 1.6 ట్రిలియన్ల డాలర్ల విద్యార్థి రుణ మార్కెట్ పతనం వల్ల తదుపరి సంక్షోభం ఏర్పడుతుందనే రికార్డ్ అభిప్రాయాన్ని ఆయన గుర్తు చేశారు. సాంప్రదాయ పొదుపు ఇకపై సురక్షితం కాదని కియోసాకి అభిప్రాయపడ్డారు. రాబోయే సంక్షోభం నుంచి రక్షణ పొందేందుకు నకిలీ ఫియట్ డబ్బును ఆదా చేయడం పరిష్కారం కాదని కూడా ఆయన చెప్పారు. నేను 25 సంవత్సరాల క్రితం రిచ్ డాడ్ పూర్ డాడ్‌లో చెప్పినట్లుగా ధనికులు డబ్బు కోసం పని చేయరు, పొదుపు చేసేవారు నష్టపోతారు అని ఆయన రాశారు. ప్రభుత్వ సహాయం కోసం వేచి ఉండటానికి బదులుగా.. నిజమైన బంగారం, వెండి, బిట్‌కాయిన్‌లను ఆదా చేయడం ద్వారా సంక్షోభం నుంచి బయటపడొచ్చు అని అన్నారు. 2012లో రిచ్ డాడ్ ప్రవచనంలో నేను హెచ్చరించిన క్రాష్ ప్రారంభమైంది దయచేసి జాగ్రత్తగా ఉండండి. మిమ్మల్ని మీరు బెయిల్ ద్వారా బయటకు తీసుకెళ్లండి అంటూ కియోసాకి ఒక కఠినమైన హెచ్చరిక చేశారు.

## యూకే కుబేరుల జాబితాలో హిందుజా హవా.. నాలుగోసారీ భారత సంతతిదే అగ్రస్థానం



110 ఏళ్ల క్రితం ప్రారంభమైన హిందుజా గ్రూప్ ప్రస్తుతం 38 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా రవాణా, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, డిజిటల్ టెక్నాలజీ, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, లూబ్రికెంట్స్, స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టింది. 'సండే టైమ్స్' ప్రచురించే ఈ ప్రతిష్ఠాత్మక జాబితా బ్రిటన్‌లో నివసిస్తున్న 350 అత్యంత ధనవంతులు వారి కుటుంబాల ఆస్తులను లెక్కిస్తుంది. భూమి, ఆస్తులు, ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు, ఇతరత్రా లెక్కించదగిన సంపద ఆధారంగా ఈ ర్యాంకింగ్‌ను నిర్ణయిస్తారు. "హిందుజా కుటుంబం బ్రిటన్ కుబేరుల జాబితాలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వారి వ్యాపార సామ్రాజ్యం పరిమాణంలోనే కాకుండా, పరిధిలోనూ విస్తరిస్తోంది" అని 'టైమ్స్' పేర్కొంది. గత ఏడాది కాలంలో హిందుజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంపై మరింత దృష్టి సారించింది. దేశంలో స్థిరమైన రవాణాకు ప్రోత్సాహం లభిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన నిధులను కేటాయించింది. ఇది ఆటోమొబైల్ రంగంలో వారి సంస్థ తీసుకుంటున్న 'గ్రీన్' మార్పును సూచిస్తోంది. "మా ఆవిష్కరణల ఆధారిత వృద్ధి లక్ష్యానికి అనుగుణంగా, భవిష్యత్తు రవాణా స్థిరమైన సాంకేతికతల్లో పెట్టుబడులు పెడుతున్నాం" అని లండన్‌లో జరిగిన ఒక పరిశ్రమ సదస్సులో గ్రూప్ ప్రతినిధి తెలిపారు. అంతేకాకుండా, అశోక్ లేలాండ్ ఛైర్మన్ ధీరజ్ హిందుజా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్'తో మాట్లాడుతూ, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇది వారి దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహాన్ని తెలియజేస్తోంది. హిందుజా ఫౌండేషన్ విద్య, వైద్యం, నీటి సంరక్షణ స్థిరమైన గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారి దాతృత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సంస్థ యూకే భారతదేశంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోంది. అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలనే వారి సిద్ధాంతాన్ని ఈ దాతృత్వ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సూత్రాన్ని గ్రూప్ వ్యవస్థాపకులు పరమానంద్ దీప్‌చంద్ హిందుజా నెలకొల్పారని చెబుతారు. ఈ ఏడాది కుబేరుల జాబితాలో ఇతర ప్రముఖులు వీరు: డేవిడ్ సైమన్ రూబెన్ %డ% కుటుంబం (26.873 బిలియన్లు), సర్ లియోనార్డ్ బ్లవాట్నిక్ (25.725 బిలియన్లు), సర్ జేమ్స్ డైసన్ %డ% కుటుంబం (20.8 బిలియన్లు), ఇదాన్ ఓఫర్ (20.121 బిలియన్లు), వెస్టన్ కుటుంబం (17.746 బిలియన్లు), సర్ జిమ్ రాట్‌క్లిఫ్ (17.046 బిలియన్లు), లక్ష్మీ మిట్టల్ %డ% కుటుంబం (15.444 బిలియన్లు). ముఖ్యంగా యూరప్ దక్షిణాసియాలో ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న ఈ సమయంలో, హిందుజా గ్రూప్ యొక్క స్థిరత్వం, వివిధ రంగాల్లో వ్యాపారాలు సామాజిక బాధ్యత పట్ల వారి నిబద్ధత వారిని అగ్రస్థానంలో నిలిపాయి. భౌగోళిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు మారుతున్నప్పటికీ, వారి వ్యూహాత్మక నిర్ణయాలు దీర్ఘకాలిక పెట్టుబడులు రాబోయే సంవత్సరాల్లో కూడా వారి స్థానాన్ని సుస్థిరం చేసేలా కనిపిస్తున్నాయి.

## టీ తాగే డబ్బులు పొదుపు చేస్తే చాలు.. రూ.3 లక్షల రాబడి పొందవచ్చు! ఎలాగంటే..?













సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లల భవిష్యత్తును ప్రకాశవంతం చేయవచ్చు. నెలకు రూ.500 పొదుపు చేయడం ద్వారా, 15 సంవత్సరాలలో లక్షల రూపాయలు సంపాదించవచ్చు. సుకన్య సమృద్ధి యోజనలో నెలకు రూ.500 లేదా రూ.1000 పెట్టుబడి పెట్టడం ద్వారా, 21 సంవత్సరాల తర్వాత లక్షల్లో రిటర్న్ పొందవచ్చు. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్ని చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, అపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్ని చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, అపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది.

1 / 5

ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్తేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డీ కొట్లలతో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం.. ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్తేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డీ కొట్లలతో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం..

2 / 5

సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే. సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే.

3 / 5 సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు.

4 / 5

ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది. ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది.

## పిత్త దోషానికి పతంజలి నుంచి అద్భుతమైన ఆయుర్వేద పరిష్కారం!




వాతావరణం, ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. మనం ఏది తిన్నా అది మన శరీరానికి శక్తిని ఇస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి సమతుల్య ఆహారం తీసుకోవడం మంచిది. ఇది కాకుండా ఆయుర్వేదంలో వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలు ఉన్నాయి. శరీరంలో శక్తి, పనితీరుకు ఇది చాలా ముఖ్యమైనది. కానీ కొన్నిసార్లు వేసవిలో పిత్త దోష పెరుగుదల సమస్య చాలా సాధారణం అవుతుంది. దీనివల్ల అనేక రకాల జీర్ణక్రియ, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. పిత్త దోషాన్ని ఆయుర్వేదంలో పేర్కొన్న సహజ పద్ధతుల ద్వారా కూడా నయం చేయవచ్చు. ఆయుర్వేదం గురించి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో యోగా గురువు బాబా రామ్‌దేవ్ పతంజలిని ప్రారంభించారు. ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేదం గురించి సమాచారాన్ని అందిస్తూ ఒక పుస్తకాన్ని కూడా రాశారు. ఈ పుస్తకం పేరు "ఆయుర్వేద శాస్త్రం". ఆరోగ్యంగా ఉండటానికి, ఆయుర్వేదానికి సంబంధించిన అనేక విషయాలు ఈ పుస్తకంలో వివరించారు. ఇందులో పిత్త దోషం గురించి కూడా పేర్కొన్నారు. ఈ పుస్తకంలో పిత్త దోషం పెరగడానికి గల కారణం, దానిని సమతుల్యం చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఆయుర్వేదంలో మూడు దోషాలు ఉన్నాయి.. వాత, పిత్త, కఫ. శరీరాన్ని నిర్మించడంలో, సమతుల్యతను కాపాడుకోవడంలో ఈ మూడూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్లు, ఎంజైమ్‌లను పైత్యరసం నియంత్రిస్తుంది. ఇది జీర్ణక్రియ, జీవక్రియకు బాధ్యత వహిస్తుంది. శరీర ఉష్ణోగ్రత, జీర్ణ అగ్ని (ఆహారాన్ని జీర్ణం చేయడానికి, దాని పోషకాలను గ్రహించడానికి పనిచేస్తుంది) వంటివి పిత్తం ద్వారా మాత్రమే నియంత్రించబడతాయి. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, పిత్తం మానసిక ఆరోగ్యానికి సంబంధించిన తెలివితేటలు, జ్ఞానం, ఆత్మవిశ్వాసం వంటి విధులను కూడా ప్రభావితం చేస్తుంది. శరీరంలో పిత్త అసమతుల్యత కారణంగా, జీర్ణక్రియ ప్రభావితమవుతుంది. పైత్యరసం అసమతుల్యమైనప్పుడు, అది జీర్ణ శక్తిని బలహీనపరుస్తుంది, ఇది అజీర్ణం, కఫం సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. శరీరంలో ఐదు రకాల పిత్తాలు ఉంటాయి. పచ్చక పిత్తం ఈ పిత్తం జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో గ్రహించడంలో సహాయపడుతుంది. రజ్జక పిత్తం ఈ పిత్తం రక్త ఉత్పత్తి, ప్రసరణతో సంబంధం కలిగి ఉంటుంది. సాధక పిత్తం ఇది మానసిక సామర్థ్యం, భావోద్వేగాలతో కూడా ముడిపడి ఉంటుంది. ఇది పనిని సరిగ్గా పూర్తి చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. సంతృప్తి, ఉత్సాహం పెంపొందుతాయి. క్రిటిక్ పిత్తం ఈ పిత్తం కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. భ్రజక్ పిత్తం ఈ పిత్తం శరీర ఉష్ణోగ్రతను, చర్మంపై మెరుపును తీసుకురావడానికి పనిచేస్తుంది.

**పైత్యరసం పెరగడానికి కారణాలు**

పైత్యరసం పెరగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ఇది చిన్న వయసులో సహజంగా పెరుగుతుంది. దీనికి కారణం ఎక్కువగా కారంగా, చేదుగా, మసాలాగా, నూనెతో కూడిన ఆహారం, వేయించిన ఆహారాన్ని తీసుకోవడం. దీనితో పాటు, వెనిగర్, సోర్ క్రీం, ఆల్కహాలిక్ పానీయాలు, పులియబెట్టిన పానీయాలు వంటి పుల్లని, పులియబెట్టిన ఆహారాలను అధికంగా తీసుకోవడం కూడా దీనికి ఒక కారణం. పొడి కూరగాయలు, అధిక ఉప్పు ఉన్న ఆహారాలు, నిర్ణీత సమయంలో తినకపోవడం, అజీర్ణం, సిట్రిక్, ఆమ్ల ఆహారాలు, పెరుగు, మజ్జిగ, క్రీమ్ ఉడికించిన పాలు, గోహా, కట్వారా చేపలు, గొర్రె, మేక మాంసం ముఖ్యంగా పిట్టను తీవ్రతరం చేస్తాయి. ఆహారం కాకుండా దీనికి అనేక ఇతర కారణాలు ఉండవచ్చు. భావోద్వేగపరమైన ఆటంకాలు, ఒత్తిడి, అంటే అధిక కోపం, నిరాశ, ఏదైనా విషయం గురించి నిరంతరం ఒత్తిడి, వేడి, అలసట వంటివి కూడా శరీరంలో పిత్త దోష పెరుగుదలకు కారణమవుతాయి. వాతావరణంలో మార్పులతో పాటు, అధిక వేడి, సూర్యకాంతిలో ఉండటం వల్ల కూడా పిత్త దోషం పెరుగుతుంది.

**పెరిగిన పిత్త దోష లక్షణాలు**

పైత్య రుగ్మత పెరగడం వల్ల శరీరంలో అనేక రకాల మార్పులు కనిపిస్తాయి. దీనిలో, అలసట, బలహీనత, శరీర ఉష్ణోగ్రత పెరుగుదల, అధిక వేడి అనుభూతి వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మ సంబంధిత సమస్యలు కూడా సంభవించవచ్చు, దీనిలో పైత్యం పెరిగినప్పుడు చర్మంలో వాపు, దద్దుర్లు, మొటిమలు, పూతల, దుర్వాసన, శరీర దుర్వాసన, గొంతు నొప్పి, తల తిరగడం, మూర్ఛపోవడం, చర్మం, మూత్రం, గోర్లు, కళ్ళు పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కోపం, ఓపిక లేకపోవడం, చిరాకు, తనను తాను శపించుకోవడం వంటి మానసిక ఆరోగ్య సంబంధిత లక్షణాలు కూడా కనిపించవచ్చు.

**పిట్ట దోషాన్ని ఈ విధంగా నియంత్రించండి**

ముందుగా పిత్త దోష అసమతుల్యతకు కారణాన్ని కనుగొని దానికి దూరంగా ఉండటం చాలా ముఖ్యం. ఇది కాకుండా, పిత్తాన్ని సమతుల్యం చేయడానికి పతంజలిలో అనేక పద్ధతులు వివరించబడ్డాయి.

**విరేచనం**

విరేచన లేదా చికిత్సా ప్రక్షాళన అనేది తీవ్రతరం అయిన పిట్టను నియంత్రించడానికి ఉత్తమ మార్గం. పిట్ట మొదట్లో కడుపు, చిన్న ప్రేగులలో పేరుకుపోతుంది, భేదిమందులు ఈ ప్రాంతాలకు చేరుకుని సేకరించిన పిట్టను తగ్గిస్తాయి. నిర్విషీకరణ అనేది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి ఔషధ పదార్థాలను ఉపయోగించే ఆయుర్వేద ప్రక్రియ.

**ధ్యానం**

ధ్యానం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. ఇది మనస్సును కేంద్రీకరించడంలో, ప్రశాంతపరచడంలో సహాయపడుతుంది, శరీరానికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది, ఇది పైత్యాన్ని, దాని వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**సమతుల్యం చేయడానికి ఏమి తినాలి**

పైత్యరసాన్ని సమతుల్యం చేయడానికి, ఆహారంలో వివిధ మార్పులు అవసరం. దీని కోసం, అనేక రకాల ఆహారాలను ఆహారంలో చేర్చుకోవచ్చు. నెయ్యిని క్రమం తప్పకుండా తినవచ్చు. ఇది శరీరంపై శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పైత్యరసాన్ని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడే అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. దీనితో పాటు, జిడ్డుగల, మృదువైన పదార్థాలు కూడా దీనికి సహాయపడతాయి. నిజానికి, నెయ్యిలో అనేక రకాల ఔషధ గుణాలు కనిపిస్తాయి. అందువల్ల దీనిని వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. కలబంద రసం, మొలకెత్తిన ధాన్యాలు, సలాడ్, గంజి తీసుకోవడం ద్వారా పిట్టను తగ్గించవచ్చు. వేడి వల్ల పిత్తం పెరుగుతుంది కాబట్టి ఎక్కువ శారీరక శ్రమ చేయడం లేదా ఎండలో బయటకు వెళ్లడం మానుకోండి. సూర్యాస్తమయాన్ని చూడండి, చంద్రకాంతిలో కూర్చోండి, సరస్సు లేదా ప్రవహించే నీటి దగ్గర ప్రకృతిలో సమయం గడపండి, చల్లని గాలిని ఆస్వాదించండి.

## పంక్చర్ రిపేర్ పేరుతో మోసం! మిమ్మల్ని ఎలా బురిడీ కొట్టిస్తున్నారో తెలుసా?

చాలా మంది వాహనదారులు టైర్ పంక్చర్ సమస్యను ఎదుర్కొంటారు. అప్పుడు దగ్గరలోని పంక్చర్ షాపుకు వెళ్లడం సాధారణం. అయితే, కొన్నిసార్లు ఈ సాధారణ ప్రక్రియ కూడా మోసానికి దారితీయవచ్చు. మీరు ఊహించని విధంగా మిమ్మల్ని కొందరు మోసం చేసే అవకాశం ఉంది. అలాంటి ఒక మోసం గురించే ఇప్పుడు మనం తెలుసుకోబోతున్నాం.

**నకిలీ పంక్చర్లు:**


ఇది ఒక మోసం. పంక్చర్ రిపేర్ షాపు యజమాని లేదా పనిచేసే వ్యక్తి టైర్‌కు ఒకటే పంక్చర్ ఉన్నప్పటికీ అనేక పంక్చర్లు ఉన్నాయని చెబుతాడు. అలా చెప్పి ప్రతి రిపేర్‌కు అదనంగా డబ్బు వసూలు చేస్తారు.

**ఎక్కువ పంక్చర్లు:**

ఉదాహరణకు, వారు "సార్, మీ టైర్‌కు 2, 3 లేదా అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయి" అని చెప్పి ఒక పంక్చర్ రిపేర్‌కు బదులు ఎక్కువ పంక్చర్ల రిపేర్‌కు డబ్బు తీసుకుంటారు. ఒక పంక్చర్ రిపేర్‌కు రూ. 100 అయితే, వారు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే, మీరు కేవలం రూ. 100కు బదులు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది.

**ఏం చేయాలి:**

కొందరు పంక్చర్ రిపేర్ చేసేవారు అక్రమంగా డబ్బు సంపాదించడానికి తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. వారి మోసపూరిత చర్యల గురించి చాలామందికి తెలియదు. దీనివల్ల వాహనదారులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. వారు చేసే మోసాల్లో ముఖ్యమైనది నకిలీ పంక్చర్లు చూపించడం. మీ టైర్‌కు నిజానికి ఒకే పంక్చర్ ఉన్నప్పటికీ, అక్కడ పనిచేసే వ్యక్తి మీకు రెండు లేదా మూడు అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయని నమ్మబలుకుతాడు. దీనికి కారణం ఒక్కో పంక్చర్‌కు వేర్వేరుగా డబ్బు వసూలు చేయవచ్చు. ఉదాహరణకు, ఒక సాధారణ పంక్చర్ రిపేర్‌కు వారు రూ. 100 తీసుకుంటుంటే, మీ టైర్‌కు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే మీరు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది. నిజానికి అక్కడ ఒకే పంక్చర్ ఉంటుంది. ఇలాంటి మోసాలు చాలా తెలివిగా జరుగుతాయి. చాలామంది దీనిని గుర్తించలేరు. మరి ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలి? కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మీరు మోసపోకుండా ఉండవచ్చు. మీరు పంక్చర్ షాప్‌కు వెళ్లినప్పుడు, రిపేర్ చేసే వ్యక్తికి అదనపు ఛార్జీలు చెల్లించడానికి అంగీకరించే ముందు టైర్‌కు నిజంగా ఎన్ని పంక్చర్లు ఉన్నాయో స్వయంగా చూడమని అడగండి. ఒకటికి మించి పంక్చర్లు ఉన్నాయని వారు చెబితే, వాటిని మీకు స్పష్టంగా చూపించమని కోరండి. కొన్నిసార్లు వారు కావాలనే ఎక్కువ పంక్చర్లు సృష్టించే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి, మీరు టైర్‌ను పరిశీలించేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. అనుమానాస్పదంగా అనిపిస్తే, వేరే షాప్‌లో కూడా ఒకసారి చూపించుకోవడం మంచిది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332